RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.
సంపుటి: 16 | సంచిక : 50 | శనివారం 30. 5. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## యూరియా తెప్పించాల్సిన బాధ్యత బీజేపీ నాయకులదే..

- మంత్రి పొన్నం ప్రభాకర్
- రైతులు యూరియా కోసం ఇబ్బందిపడే పరిస్థితి వస్తే ఊరుకోం



2

## SIR ప్రక్రియలో నేతల పెర్ఫార్మెన్స్ పూర్

### సీఎం రేవంత్ రెడ్డి

గాంధీ భవన్‌లో పీఏసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సామవేశం అయ్యింది. ఈ సమావేశం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరగ్గా సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు హాజరయ్యారు. సమావేశంలో ప్రక్రియపై చర్చ జరిగింది. ప్రక్రియలో పార్టీ అలసత్వంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం అందుతోంది. ప్రక్రియలో పర్ఫామెన్స్ సరిగ్గాలేని నేతలను రేవంత్ రెడ్డి ఎందుకు వెనుకబడ్డారో క్లారిటీ ఇవ్వాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో హైదరాబాద్ పెర్ఫామెన్స్ కూడా పూర్ గా ఉండటంతో మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇవ్వాలని అడిగారు. దీంతో త్వరలోనే కమిటీ వేసి పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తామన్న పొన్నం వివరణ ఇచ్చారు. పార్లమెంట్, అసెంబ్లీ, డివిజన్ వారిగా కమిటీలు వేయాలని సీఎం రేవంత్ నేతలకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగైదు క్లస్టర్ మీటింగ్‌లు పెట్టాలని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలికి సూచించారు. ఇదిలా ఉంటే బెంగాల్ లో ౫×=తో బీజేపీ ఎన్నికల కమిషన్ ను చేతిలో పెట్టుకుని వేల సంఖ్యలో ఓట్లు తొలగించింది అనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో దేశవ్యాప్తంగా బీజేపీయేతర రాష్ట్రాల్లో ఈ ప్రక్రియను వ్యతిరేఖిస్తున్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ముందు నుండి దీనిని వ్యతిరేకిస్తూనే ఉంది.

హైదరాబాద్:(తెలంగాణ వాణి)



- గాంధీ భవన్‌లో పీఏసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సామవేశం
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరగ్గా సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు హాజరయ్యారు.
- ప్రక్రియలో పార్టీ అలసత్వంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం
- రాష్ట్ర వ్యాప్తంగా నాలుగైదు క్లస్టర్ మీటింగ్‌లు



2

## ముగిసిన బండి భగీరథ్ పోలీసు కస్టడీ

### చర్లపల్లి జైలుకు తరలింపు

కీలక వివరాలను, ఆధారాలను పోలీసులు సేకరించిన పోలీసులు

## 'క్యూర్' పరిధిలో ఫ్లాట్ల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్: 'క్యూర్' పరిధిలో అఫర్డబుల్ ఫ్లాట్ల నిర్మాణానికి గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి.గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్ఐజీ, ఎంఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు హౌసింగ్ బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దిగువ, మధ్య తరగతి కోసం లక్ష ఫ్లాట్లు నిర్మించనుండగా.. పైలట్ ప్రాజెక్టు కింద 12 వేల ఫ్లాట్ల నిర్మాణానికి హౌసింగ్ బోర్డుకు అనుమతి ఇచ్చారు. ఎల్ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్, రూ.5 లక్షల సబ్సిడీ ఇవ్వనున్నారు. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో ఫ్లాట్ల నిర్మాణం చేపట్టనున్నారు.

## ఏసీ రూముల్లో కూర్చుని రైతు భవిష్యత్తు నిర్ణయిస్తారా?..

- రైతు డిస్కంపై కల్వకుంట్ల కవిత ఆగ్రహం
- 33 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి రైతుల అభిప్రాయాలు తెలుసుకోవాలలి



2

## కుమురం భీమ్ త్యాగం దేశానికి స్ఫూర్తి

### రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

కొమురం భీం త్యాగం దేశానికి స్ఫూర్తి అని, ఆయన ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని రౌట సంకెపల్లి గ్రామంలో నిర్వహించిన కుమురం భీమ్ జల్ జంగల్ జమీన్ స్ఫూర్తి గ్రామోత్సవం -2026 కార్యక్రమంలో మాజీ రాష్ట్ర గవర్నర్ బండారి దత్తాత్రేయ, ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జిల్లా కలెక్టర్ హరిత, జిల్లా ఎస్పీ నితిక పంత్ ఇతర జిల్లా అధికారులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రౌట సంకెపల్లి కేవలం ఒక గ్రామం మాత్రమే కాదని, ఆదివాసీ సమాజ వీరత్వం, త్యాగం, ఆత్మగౌరవం.,సంస్కృతికి ప్రతీకగా నిలిచే పవిత్ర స్థలమని చెప్పారు. భీమ్ తన హక్కులు, ఆత్మగౌరవం కోసం గొప్ప సైన్యం లేకపోయినా ధైర్యసాహసాలతో పోరాడారని, ఆయన త్యాగం దేశ ఆత్మగౌరవానికి చిరస్మరణీయంగా నిలిచిందన్నారు.

హైదరాబాద్:(తెలంగాణ వాణి)





## 'నైరుతి' రాక మరింత ఆలస్యం

- జూన్ 4, 5 తేదీల్లో ఈ రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం
- ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు తక్కువ

## దేశంలో ధాన్యం సేకరణలో రాష్ట్రం నంబర్ వన్

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మద్దతు ధర కోసం రూ. 16 వేల కోట్లకు పైగా ఖర్చు
- రూ.11 వేల 50 కోట్లు చెల్లించాం..
- అకాల వర్షాలతో 60 లక్షల మెట్రిక్ టన్నుల్లో 9 వేలకు పైగా టన్నుల తడిసిన ధాన్యం యాసంగిలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా
- గతంలో 7 వేల కొనుగోలు సెంటర్లు ఏర్పాటు



## 'ప్రతి పక్షాలు రైతులపై రాజకీయాలు చేస్తున్నాయి'

### రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



మంథని:(తెలంగాణ వాణి)

రైతులు ఎవ్వరు అధైర్య పడద్దని ఆందోళన చెందొద్దని వర్షానికి తడిసిన ప్రతి వరి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మంథని లోని వ్యవసాయ మార్కెట్ యార్డును మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రైతులతో మాట్లాడారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రైతులకు సంబంధించిన ప్రతి వరి గింజను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంద అన్నారు. వర్షాలు చెప్పి రావు కానీ ప్రతిపక్ష నాయకులకు చెప్పి వస్తున్నాయేమోనని అన్నారు. ప్రతి పక్షాలు రైతుల పై రాజకీయం చేస్తున్నారని ఎద్దేవ చేశారు. ఇప్పటికే అధిక సంఖ్యాలో రైతులకు వరి పంట వచ్చిందని ప్రభుత్వం వెంట వెంటనే కొనుగోలు చేసిందన్నారు. ప్రభుత్వ గోదాములు సరిపోకపోతే ప్రైవేట్ గోదాములు ఉపయోగిస్తాం. బిజెపి - బీఆర్ఎస్ పార్టీలకు రైతుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయం అంటే పండుగ.. వరి పంట వేయకూడదనిలో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలకు ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. వాణిజ్య పంటలు పండించడం ద్వారా రైతులకు అధిక లాభం వస్తుందని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. రైతులు పొలాలలో వరి కొయ్యలను గడ్డిని కాల్చడం వల్ల కాలుష్యం ఏర్పడుతుంది. ఇతర రైతులకు ఇబ్బందులు కలుగుతుందన్నారు. ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను పాటించాలని మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

## ఉచిత కరెంట్ ఎగ్గొట్టేందుకేనని ఆరోపణ

- బీఆర్ఎస్ మాజీ మంత్రి, హరీష్‌రావు ఆగ్రహం
- రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం
- రైతు రాత్రింబవళ్లు ఎలా కష్టపడుతాడో తెలియని వాళ్లు మాత్రమే
- 3 గంటల కరెంట్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీని అటకెక్కించారు.
- ఎరువుల సరఫరాలో ఫెయిల్



2

## జవాబుదారీతనం ఉండాల్సిందే..

### నీట్ పేపర్ లీక్‌పై సుప్రీం

- ఇలాంటి సంఘటన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర మానసిక క్షోభ
- జూన్ 21న మరోసారి నిర్వహించే నీట్-యూజీ పరీక్ష కోసం కొత్త యంత్రాంగాలను ఏర్పాటు
- తదుపరి విచారణను జులై రెండో వారానికి వాయిదా

## జిల్లాల్లోని అటవీప్రాంత ప్రజలందరికీ మెరుగైన వసతులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్, మే:29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అటవీ ప్రాంతాల్లో టెలికాం సేవల మెరుగుదల, తదితర మౌళిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంత ప్రాంత ప్రజలకు మెరుగైన ఇంటర్నెట్, రవాణా, పారిశుద్ధ్యం, తదితర మౌళిక వసతులు కల్పించాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రతి అంశం ఇంటర్నెట్ తో ముడిపడి ఉన్నందున, ప్రజలందరికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం ద్వారా వారి అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఇంటర్నెట్ సౌకర్యానికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా ముఖ్య పట్టణాలకు అనుసంధానం పెరిగి వారి వారికి మేలు కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీఓ రత్నకల్యాణి, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో నకిరేకల్ నాట్యమండలి సాంప్రదాయ నాట్య ప్రదర్శన



**నకిరేకల్ : మే 29 (తెలంగాణ వాణి)**
హైదరాబాద్ రవీంద్ర భారతి నందు నటరత్న డా” కల్లూరు వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన రాచకొండ రాజాస్థాన నర్తనాలు , అలనాటి దేశీ సంప్రదాయ ముఖ్యాంశాలపై సెమినార్ మరియు నాట్యమేల కళాకారులచే నాట్య ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీ నటరాజ నాట్యాలయం నకిరేకల్ మండలంలోని ఏకైక నాట్యమండలి కారంగి సుధాకర్ గారి శిష్య బృందం ( వర్ణిక విలాసిని , చతుర్య , చందన , శ్రీకృతి , సహస్ర , ఆద్యశ్రీ , శ్రీనిక, యషిక , దిత్యా రెడ్డి , దీపాలి , శివ గాయత్రి , హన్విక ) చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ శ్రీ ఏనుగు నరసింహారెడ్డి గారు ( భాష సంస్కృతిక శాఖ సంచకులు ), గౌర ముఖ్య అతిథిగా శ్రీమతి విజయశ్రీ గారు (పంచ వీరభద్ర యూనివర్సిటీ చీఫ్ కోఆర్డినేటర్), అధికారులు పిల్లలు పెద్దలు తదితరులు నాట్య ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంపీడీవో కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్



**నకిరేకల్ : మే 29 (తెలంగాణ వాణి)**
నకిరేకల్ పరిధిలోని కట్టంగూర్ లో ఎంపీడీవో గా విధులు నిర్వహించిన పేరుమాల్ల జ్ఞాన ప్రకాష్ గారికి పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం హాజరై పదవిరమణ శుభాకాంక్షలు తెలియజేయజేశారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను ఎమ్మెల్యే ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో విశ్రాంతి జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఇప్పుడప్పుడే ఉపశమనం

మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఇప్పుడప్పుడే ఉపశమనం లభించేలా కన్పించట్లేదు. నైరుతి రుతుపవనాల రాక మరింత ఆలస్యమవుతోంది. జూన్ 4, 5 తేదీల్లో ఈ రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.
వాస్తవానికి మే 26వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని తొలుత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. కానీ, ఈ సారి ఎల్‌నినో ప్రభావంతో ఆ అంచనాలు తలకిందులయ్యాయి. రుతుపవనాలు నెమ్మదిగా కదులుతుండటంతో వీటి రాక ఆలస్యమవుతోంది. కేరళను తాకిన రెండు, మూడు రోజుల తర్వాత అవి తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. గతేడాది, అంచనా వేసిన సమయానికంటే ఎనిమిది రోజులు ముందుగానే మే 24న ఈ రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయి. ఆ తర్వాత మే 26న తెలంగాణలోకి ప్రవేశించాయి.
ఇదిలా ఉండగా.. ఈ ఏడాది సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు తక్కువ పడొచ్చని పేర్కొంది. ఇక, జూన్‌లోనూ యూపీ, హరియాణా, పంజాబ్, బిహార్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

# జిల్లాలో సొంత ఇంటి కల నెరవేరుస్తున్న అంజనిపుత్ర

- **ఉత్తర తెలంగాణలో పేరుగాంచిన అంజనీపుత్ర ఎస్టేట్స్**
- **సామాజిక బాధ్యతగా సేవ కార్యక్రమాల నిర్వహణ**

**మంచిర్యాల, మే 29 (తెలంగాణ వాణి):**
జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల నమ్మకం, అభిమానంతో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రియల్ ఎస్టేట్ రంగంలో దిగ్గజ సంస్థగా ఎదిగారు. జిల్లాలో అనేక వెంచర్లు ప్రారంభించి, రియల్ ఎస్టేట్ రంగంలో తన ప్రయాణాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్నారు. మధ్య తరగతి, ధనిక వర్గాల సొంత ఇంటి కలను నెరవేరుస్తూ, జిల్లాలో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తనకంటూ ప్రస్థానాన్ని గణనీయంగా కొనసాగిస్తుంది. ఈ క్రమంలో జిల్లాలోని మందమర్రి మండలం వెంకటాపూర్ లేమూరు గ్రామంలో అంజనీపుత్ర యాజమాన్యం అనుబంధ సంస్థ ఎవర ఎస్కేప్స్ పేరుతో నూతనంగా వెంచర్ను ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో అనేక వెంచర్లను ప్రారంభించి, విజయవంతంగా విక్రయాలు నిర్వహించిన అంజనీ పుత్ర యాజమాన్యం వెంకటాపురం లేమూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్లో సైతం వినియోగదారుల ఆదరాభిమానాలు చూరగొంటుందని అనడం లో ఎలాంటి అతిశయోక్తి లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. వివిధ ప్రాంతాలలో వ్యాపారం కొనసాగిస్తూ, ప్రజల నమ్మకాన్ని, అభిమానాన్ని పొందిన అంజనీ పుత్ర సంస్థ తన సుదీర్ఘ ప్రయాణంలో ఈ నూతన వెంచర్ తో మరో కొత్త మైలు రాయిని సొంతం చేసుకుంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. గత




కొన్ని సంవత్సరాలుగా నమ్మకమైన సంస్థగా జిల్లా తోపాటు ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా అంజనీపుత్ర సంస్థకు బలమైన వినియోగదారుల మద్దతు కలదు. ప్రజల విశ్వాసం, వినియోగదారుల నమ్మకం, డైరెక్టర్ల కృషి ఫలితంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉత్తర తెలంగాణలో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రథమ స్థానంలో కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అంజనీ పుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, ఇతర డైరెక్టర్లు, సిబ్బంది సమిష్టి కృషితో ప్రజల ఆదరాభిమానాలు, వినియోగదారుల నమ్మకంతో పాటు ఎన్నో పురస్కారాలు, సత్కారాలు అందుకోవడం విశేషం.

**సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాల నిర్వహణ**
అంజనీ పుత్ర సంస్థ రియల్ ఎస్టేట్ రంగం తోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక కర్తవ్యాన్ని నెరవేరుస్తుంది. జిల్లాలో ఏ కార్యక్రమం నిర్వహించిన అంజనీపుత్ర వైపు ప్రజలు చూస్తుంటారు. ఏ కార్యక్రమానికైనా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వివిధ కార్యక్రమాలకు సహాయం అందజేసి, వారి మనుగడను తోడ్పాటు అందిస్తూ, ప్రజల నమ్మకాన్ని, నెరవేరుస్తున్నారు. ఎంతోమంది క్రీడాకారులకు, కళాకారులకు చేయూతనందించడంలో అంజనీపుత్ర యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటు వస్తుంది. అనేక సామాజిక, ఆధ్యాత్మిక, క్రీడ కార్యక్రమాల్లో అంజనీపుత్ర యాజమాన్యం సామాజిక బాధ్యతగా సహాయం అందజేస్తున్నారు. అదే పరంపరను కొనసాగిస్తూ, అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ దిగ్గజ రియల్ ఎస్టేట్స్ సంస్థగా ఉత్తర తెలంగాణ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించి, తనతో పాటు పలువురికి ఉపాధి కల్పించడంతోపాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మరో దిగ్గజ సంస్థగా ఎదుగుతుందని మార్కెట్ వర్గాలు ధీమాగా తెలుపుతున్నాయి

# ఎంపీడీవో సన్మానించడం మహిళ సంఘం సభ్యులు

**నాగిరెడ్డి పేట మండలం మే 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో (మండల సమాఖ్య మహాసభ ) మహిళా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఉత్తమ ఉద్యోగిగా పురస్కారం అందుకున్నందుకు మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది . అలాగే గోపాల్పేట గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ సన్మానించారు . ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ .....
మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం చాలా రకాలైన కార్యక్రమాలు చేస్తుందని ప్రభుత్వం ద్వారా అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని మహిళల కోటీశ్వరులు ఎదగాలని ఎంపిడివో కోరారు . ఉత్తమ గ్రామ సంఘంగా ఎంపికైన గోపాల్పేట గ్రామ సంఘాన్ని మరియు ఉత్తమ వివోఎ మున్నమ్మ లను సన్మానించారు. కార్యక్రమంలో గోపాల్పేట సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ , మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత ఏపీఎం నారాయణ సీసీలు దత్తు రమేష్ నారాయణ రషీద్ నజీర్ సావిత్రి అకౌంటెంట్ రాజు , గ్రామ సంఘాల అధ్యక్షులు గ్రామ సంఘం సహాయకులు తదితరులు పాల్గొన్నారు







# యూరియా తెప్పించాల్సిన బాధ్యత బీజేపీ నాయకులదే: మంత్రి పొన్నం

వెబ్ డెస్క్: యూరియా తయారీ మన రాష్ట్రంలో జరగదు అని పూర్తిగా 100 శాతం సరఫరా ప్రక్రియ కేంద్రం ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాబట్టి భవిష్యత్తులో వచ్చే వ్యవసాయ సీజన్ లో రైతులు యూరియా కోసం ఇబ్బందిపడే పరిస్థితి వస్తే ఊరుకోం అని హెచ్చరించారు. దీనిపై ఇప్పటి నుండే డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. మన రాష్ట్ర అవసరాలకు ఎంత యూరియా కావాలో అంత డిమాండ్ ను తాము వ్యవసాయ శాఖ తరపున లిఖితపూర్వకంగా పార్లమెంట్ సభ్యులకు, రాజ్యసభ సభ్యులకు అందజేస్తామని అన్నారు. కేంద్రం నుండి దాన్ని తెప్పించాల్సిన పూర్తి బాధ్యత బీజేపీ నాయకులదే అని స్పష్టం చేశారు. యూరియా సప్లై విషయంలో ఎలాంటి జాప్యం జరిగినా అది తెలంగాణ రైతాంగానికి తీవ్రనష్టం కలిగిస్తుందని, అప్పుడు ఎక్కడికక్కడ బీజేపీ నాయకత్వాన్ని నిలదీస్తామని అన్నారు. ఇక గత పంట సమయంలోనూ యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. యూరియా కోసం కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాశారు. దీంతో కొనుగోలు కేంద్రాల క్యూ లైన్లు దర్శనం ఇచ్చాయి. ఒక్క బస్తా అయినా ఇప్పించండి అంటూ రైతులు అధికారుల కాళ్లు పట్టుకుంటున్న వీడియోలు సైతం వైరల్ అయ్యాయి. ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.

## రేవంత్ మనసులో మాటను కోదండరెడ్డి బయటపెట్టారు

ఈఆర్సీ ముందు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.. రేవంత్ మనసులో మాట బయట పెట్టారని మాజీమంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు 'ఎక్స్'లో పేర్కొన్నారు. రైతులకు మూడు గంటల కరెంటు చాలు అన్న కాంగ్రెస్ ప్రభుత్వ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు డిస్కం పేరిట చేస్తున్న నాటకాలు 24 గంటల కరెంట్‌కు కోత పెట్టేందుకేనా అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి యావత్ రైతాంగం బుద్ధి చెబుతుందంటూ హెచ్చరించారు. రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని.. 3 గంటల కరెంట్ చాలని ఈఆర్సీ ముందు కాంగ్రెస్ నేత, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి చేసిన వ్యాఖ్యలు రేవంత్ ప్రభుత్వ రైతు వ్యతిరేక ముఖాన్ని బట్టబయలు చేశాయని పేర్కొన్నారు. ఇది కోదండరెడ్డి వ్యక్తిగత అభిప్రాయం కాదని.. రేవంత్‌రెడ్డి మనసులోని ఆలోచన అని ఆరోపించారు. అమెరికా వేదికగా రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలను ఇప్పుడు అమలు చేసే దిశగా కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పొలం అంటే ఏమిటో.. బోరు ఆగిపోతే పంట ఎలా ఎండిపోతుందో.. రైతు రాత్రింబవళ్లు ఎలా కష్టపడుతాడో.. తెలియని వాళ్లు మాత్రమే 3 గంటల కరెంట్ చాలని మాట్లాడగలరని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇచ్చి తెలంగాణ వ్యవసాయాన్ని దేశానికి ఆదర్శంగా నిలబెట్టిందని వెల్లడించారు. కాంగ్రెస్ మాత్రం అదే రైతును మళ్లీ చీకట్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. రుణమాఫీ అటకెక్కించారని.. రైతుబంధు బంద్ చేశారని.. పంట బోనస్ బోగస్ చేశారని.. ఎరువుల సరఫరాలో ఫెయిల్ అయ్యారని.. పంట కొనుగోళ్లు చేయక రైతుల ప్రాణం తీస్తున్నారని.. ఇవి చాలవన్నట్లు 24 గంటల కరెంట్‌ను ప్రణాళిక ప్రకారం ఖతం పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతు డిస్కం వెనుక దాగి ఉన్న కాంగ్రెస్ అసలు కుట్ర ఇదేనా అని ప్రశ్నించారు.

## మేడిన్ తెలంగాణ.. మేడ్ బై ఉమెన్ : మంత్రి సీతక్క

మేడిన్ తెలంగాణ.. మేడ్ బై ఉమెన్ నినాదం మార్కెట్‌ను శాసించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహిళల చేతుల్లో కేవలం బ్యాంక్ పాస్‌బుక్స్ మాత్రమే కాకుండా పరిశ్రమలు, వ్యాపారాలు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీతక్క పేర్కొన్నారు. గ్రామీణ మహిళల ప్రతిభకు, ఆలోచనలకు, వ్యాపార కలలను సాకారం చేసే వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక, సాంకేతిక, వ్యాపార పరమైన సహకారం అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఇంక్యుబేటర్ కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం బంజారాహిల్స్‌లోని కొమరం భీం ఆదివాసీ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ఇంక్యుబేటర్ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా తెలంగాణ ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని వివరించారు. బిట్స్ పిలానీ, టీ-హబ్ భాగస్వామ్యంతో 2 ప్రత్యేక ఇంక్యుబేటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఇంక్యుబేటర్‌కు రూ.10.70 కోట్ల నిధులు కేటాయించామని మంత్రి తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ట్రైనింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, డిజిటల్ సపోర్ట్, ఫైనాన్షియల్ గైడెన్స్, బిజినెస్ మెంటారింగ్ వంటి సేవలు అందించనున్నట్లు చెప్పారు. 300 మంది మహిళా పారిశ్రామికవేత్తలను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. మహిళలు ఉద్యోగాలు వెతికే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి రావాలి అని మంత్రి సీతక్క సూచించారు. మేడారం జాతర సందర్భంగా 554 మంది మహిళలకు రూ.6 కోట్ల సహాయం అందించగా, వారు కేవలం 15 రోజుల్లోనే రూ.9.5 కోట్ల వ్యాపారం నిర్వహించారని తెలిపారు. ఫుడ్ ట్రక్కులు, ఫిష్ మొబైల్ ట్రక్కులు వంటి సులభమైన వ్యాపార నమూనాలను మహిళలకు అందిస్తున్నామని వెల్లడించారు. గ్రామాల్లో మహిళలు తయారు చేసే ఉత్పత్తులు స్థానిక మార్కెట్‌కే పరిమితం కాకుండా అంతర్జాతీయ మార్కెట్లకు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

## దేశంలో ధాన్యం సేకరణలో రాష్ట్రం నంబర్ వన్: మంత్రి ఉత్తమ్

ధాన్యం కొనుగోలు విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 29 రాష్ట్రాల్లో తెలంగాణలో కొనుగోలు చేస్తున్నట్లు మరెక్కడా చేయడం లేదని దీనిని భారత ప్రభుత్వమే అంగీకరించిందన్నారు. ధాన్యం కనుగోళ్లలో తెలంగాణ నంబర్ 1 అని కేంద్రం చెబుతోందని వెల్లడించారు. ఇవాళ హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. మద్దతు ధర కోసం రూ. 16 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు చెప్పారు. మేం వచ్చాక రాష్ట్రంలో ఇప్పటి వరకు ఐదు పంటలు పండితే ఐదు పంటల్లో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు జరిపామన్నారు. చివరి గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తామన్నారు. ఇప్పటి వరకు 11 వేల 50 కోట్లను రైతులకు చెల్లించామన్నారు. అకాల వర్షాలతో 60 లక్షల మెట్రిక్ టన్నుల్లో 9 వేలకు పైగా టన్నుల తడిసిన ధాన్యం ఉందన్నారు. తడిసిన ధాన్యం కూడా మద్దతు ధరతో కొంటునన్నామని తెలిపారు. కొనుగోళ్లు వేగవంతం చేసేందుకు ఇసుక, సిమెంట్ ఫ్యాక్టరీల లారీలు ధాన్యం కోసం ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో హమాలీల కొరత ఉందని కూలీలు సొంతూళ్లకు వెళ్లి రావడంతో కాస్త ఆలస్యమైందన్నారు. యాసంగిలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేశామన్నారు. బీఆర్ఎస్ వాళ్లు గతంలో 7 వేల కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేస్తే మేం 8 వేల 575 కొనుగోలు కేంద్రాలు పెట్టామని ఇప్పటి వరకు 11 వేల 50 కోట్లను రైతులకు చెల్లించామన్నారు.

## జవాబుదారీతనం ఉండాల్సిందే.. నీట్ పేపర్ లీక్‌పై సుప్రీం

నీట్ యూజీ పరీక్ష పేపర్ లీక్ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పర్యవేక్షణా యంత్రాంగాలు, సంబంధిత కమిటీలు ఉన్నప్పటికీ ఇంత పెద్ద ఉల్లంఘన ఎలా జరిగిందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇలాంటి సంఘటన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర మానసిక క్షోభను కలిగిస్తుందని, వారిని ఇలా నిరాశపెట్టడం సరికాదని అభిప్రాయపడింది. పేపర్ లీక విషయంలో లోపాలకు జవాబుదారీతనం ఉండాల్సిందేనని, అప్పటి వరకు అసలు సమస్య ఆగదని వ్యాఖ్యానించింది.అయితే, యువత ఆందోళనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం ధర్మాసనానికి వెల్లడించారు. పరిస్థితిని ప్రధానమంత్రి కూడా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

## దళారులను నమ్మి రైతులు నష్టపోవద్దు

- రైతులకు అండగా ప్రభుత్వం
- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**నిర్మల్ - భైంసా:మే 29(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్,చైతన్య మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు.అలాగే కుభీర్ మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కూడా ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరలకు జొన్నలు విక్రయించి నష్ట పోవద్దన్నారు. రైతులకు క్వింటాల్‌కు రూ.3,699 కనీస మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు.రైతులు తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని,మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు పారదర్శకంగా చెల్లింపులు జరుగుతాయని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంకేత్,మున్సిపల్ చైర్మన్ తుమ్మెల్ల దత్తు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్,స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపూర్ ఊర చెరువు పూడికతీత పనులకు శంకుస్థాపన



**హసన్ పర్తి మే29(తెలంగాణ వాణి ప్రతినిధి)**
హన్మకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాలపూర్‌లో ఊర చెరువుకు సుమారు రూ.1 కోటి అంచనా వ్యయంతో చేపట్టనున్న పూడికతీత పనులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ వాజ్ పాయ్ లతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాల మట్టాలు పెరగడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. చెరువుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించడం వల్ల వర్షాకాలంలో అధిక నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ముఖ్యంగా గోపాలపూర్ పరిసర ప్రాంతాల్లో ప్రతి ఏడాది వర్షాకాలంలో ఎదురయ్యే వరద ముంపు సమస్యలను తగ్గించడంలో ఈ పూడికతీత పనులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ చెరువు సామర్థ్యం పెరగడం ద్వారా వరద నీటి ప్రవాహం నియంత్రణలోకి వచ్చి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మర్రి ప్రభాకర్, పూర్ణచందర్, మీసాల రమేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా ఎన్ఎఫ్.బీఎస్ పథకం

**భద్రాద్రి కొత్తగూడెం, మే 29 (తెలంగాణ వాణి)**




కుటుంబాన్ని పోషించే ప్రధాన ఆదాయ వనరు కలిగిన వ్యక్తి అకస్మాత్తుగా మరణిస్తే, ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా అందించే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బీ.ఎస్)తెలంగాణలో 2017లో జీవో 25 ద్వారా అమలులోకి వచ్చింది. ఈ పథకం కింద అర్హత ఉన్న కుటుంబానికి రూ. 20,000 ఒకేసారి నగదు సహాయం అందిస్తారు. వడదెబ్బతో మరణించిన వారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది.

**అర్హతలు:**
దారిద్ర్యరేఖకు దిగువన (బీ పీ ఎల్)ఉన్న కుటుంబాలు, మరణించిన వ్యక్తి వయస్సు 18-60 సంవత్సరాల మధ్య ఉండాలి, కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకం వర్తించదు.

**దరఖాస్తు ప్రక్రియ:**
మరణ ధృవపత్రం, ఆధార్ కార్డు, బీపీఎల్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలతో గ్రామ పంచాయతీ లేదా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేయాలి. మరణం జరిగిన 2 సంవత్సరాల లోపు దరఖాస్తు చేసుకోవాలి.

**నిధుల పంపిణీ:**
దరఖాస్తు సమర్పణ తర్వాత 75 రోజుల లోపు ఆధార్-లింక్డ్ బ్యాంక్ ఖాతాలో రూ. 20,000 జమ చేస్తారు. ఇటీవల నిర్వహణ బాధ్యతలను ఎంపీడీవోలకు అప్పగించారు, పథకం పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతోంది.

**సమస్య:**
పథకం గురించి ప్రజల్లో అవగాహన లోపం ఉండటం వల్ల అనేక అర్హుల కుటుంబాలు ఈ సాయాన్ని పొందలేకపోతున్నాయి. స్థానిక అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది . ఈ పథకం నిరుపేద కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలో పడకుండా కాపాడుతోంది .

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి : మే,29(తెలంగాణ వాణి ప్రతినిధి )**
గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలోని రక్ష పరీక్ష కేంద్రంలో సమయం ముగిసిందని ఏ రోగిని వెనక్కి పంపకుండా శాంపిల్స్ సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాల ప్రతిపాదనలు వెంటనే అందించాలని సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గైనిక్ ఓపీని పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం శారద నగర్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ను పరిశీలించిన కలెక్టర్ ఇంటర్మీడియట్ ఫలితాలు, స్టడీ రూమ్ సౌకర్యం, అడ్మిషన్లు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలకు అవసరమైన పరికరాల ప్రతిపాదనలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో అరుణ ,కృపాభాయి, రాజు ,సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# జీనియస్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకున్న మోక్షిత్

- గతంలో గిన్నిస్ బుక్‌లో స్థానం.. ఇప్పుడు మరో అరుదైన ఘనత
- ఏకకాల పియానో సంగీత ప్రదర్శనలో పాల్గొని

ప్రపంచ రికార్డులో భాగస్వామ్యం




**భద్రాచలం, మే 29 (తెలంగాణ వాణి)**
కుక్కునూరు మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బాలుడు శెట్టి మోక్షిత్ రిషి నిహార్ మరోసారి తన అసాధారణ ప్రతిభతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాడు. ఏకకాల పియానో సంగీత ప్రదర్శనలో పాల్గొని జీనియస్ వరల్డ్ రికార్డ్ సాధనలో భాగస్వామిగా నిలిచి అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. పస్తుతం 9వ తరగతి చదువుతున్న మోక్షిత్ చిన్న వయసులోనే సంగీత రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాడు. వెంకటాపురం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గోపి--మేరీ దంపతుల ద్వితీయ కుమారుడైన మోక్షిత్, ఫిబ్రవరి నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన భారీ సంగీత కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన సుమారు 2,000 మంది సంగీత కళాకారులు పాల్గొనగా, ఆ ప్రదర్శన ప్రపంచ రికార్డుగా నమోదైంది. మోక్షిత్ తన పియానో నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నాడు. ఇటీవల హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మ్యూజిక్ స్కూల్ అధినేత అగస్టీన్ దండంగి చేతుల మీదుగా జీనియస్ వరల్డ్ రికార్డ్ ప్రతిభాపత్రాన్ని అందుకున్నాడు.ఇప్పటికే గత ఏడాది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన మోక్షిత్, వరుసగా ప్రపంచ స్థాయి గుర్తింపులు పొందుతూ తన ప్రతిభను చాటుకుం టుండటం విశేషం.సంగీతంపై అంకితభావం, కృషితో ముం దుకు సాగుతున్న ఈ బాలుడు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. మోక్షిత్ సాధించిన ఈ ఘనత వెంకటాపురం గ్రామానికే కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రవి బండారుపల్లికి డాక్టరేట్ ప్రదానం

### 52 ఏళ్ల వయసులో పీహెచ్‌డీ సాధించి ఆదర్శంగా నిలిచిన విద్యావేత్త



**అశ్వాపురం, మే 29 (తెలంగాణ వాణి)**
గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాల మణుగూరు ప్రిన్సిపాల్ రవి బండారుపల్లికి ఒడిశా రాష్ట్రంలోని శ్రీ శ్రీ యూని వర్సిటీ మేనేజ్‌మెంట్ విభాగంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) ప్రదానం చేసినట్లు సహోద్యోగులు తెలిపారు. శుక్రవారం ఒడిశా రాష్ట్రంలోని కటక్‌లో ఉన్న శ్రీ శ్రీ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్ డీ) పట్టా అందజేశారు. "పంట ఉత్పాదకతపై వ్యవసాయ రుణాల ప్రభావం : తెలంగాణలోని ఎంపిక చేసిన జిల్లాలపై ఒక అధ్య యనం" అనే అంశంపై ఆయన పరిశోధన పూర్తి చేశారు. ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గిరిధారి మొహంతా పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పరిశోధన తెలంగాణలో వ్యవసాయ రుణాలు పంట ఉత్పాదకతపై చూపుతున్న ప్రభావాన్ని విశ్లేషిస్తూ, విధాన రూపకల్పనకు మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉపయోగపడే సూచనలు అందించిందని తెలిపారు. 2021లో ఎఫ్ ఎంఎస్-పీ హెచ్ డీ -2021-02-003 రిజిస్ట్రేషన్ నంబర్‌తో పరిశోధక విద్యార్థిగా చేరిన డాక్టర్ రవి, ఉద్యోగ బాధ్యతలతో పాటు వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేసుకుంటూ తన డాక్టరేట్ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. 52 ఏళ్ల వయసులో పీహెచ్‌డీ పట్టా సాధించడం ద్వారా "జ్ఞానార్జనకు వయస్సు అడ్డంకి కాదు" అనే విషయాన్ని ఆయన నిరూపించారని సహోద్యోగులు కొనియాడారు. పరిశోధన పట్ల ఆయనకున్న నిబద్ధత, వ్యవసాయ రంగ సమస్యలపై ఉన్న అవగాహన ప్రశంసనీయమని పేర్కొన్నారు. తెలంగాణలో గ్రామీణాభివృద్ధి, ఆర్థిక సమ్మిళితం, పంట ఉత్పాదకత పెంపు అంశాలపై ఆయన పరిశోధన భవిష్యత్తులో ఉపయోగకరంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. "నేర్చుకోండి -- నాయకత్వం వహించండి -- సేవ చేయండి" అనే నినాదంతో ముందుకు సాగుతున్న శ్రీ శ్రీ విశ్వవిద్యాలయం ఈ విద్యా మైలురాయిని సాధించిన డాక్టర్ బండారుపల్లి రవికి అభినందనలు తెలిపింది.

# గిరిజన నిరుద్యోగ యువతకు 25 రకాల కోర్సుల్లో శిక్షణ

### జూన్ 1లోగా నిరుద్యోగ యువత వివరాలు పంపాలి : ఐటిడిఏ పీవో బీ రాహుల్





**భద్రాచలం, మే 29 (తెలంగాణ వాణి)**
నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు సెక్టార్ స్కిల్ కౌన్సిలింగ్ ద్వారా 25 రకాల కోర్సుల్లో వృత్తి నైపుణ్య శిక్షణ అందించి, వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శుక్రవారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ సమావేశం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎంపీడీవోలతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు సెక్టార్లలో 2,500 మంది గిరిజన నిరుద్యోగ యువతకు 90 రోజులపాటు 25 రకాల కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం వారు నేర్చుకున్న కోర్సులను బట్టి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి కోసం ముద్ర రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లందు, అశ్వరావుపేట ప్రాంతాల్లో ఈ కోర్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎంబ్రాయిడరింగ్, కుట్లు, అల్లికలు, బ్యూటీషియన్ వంటి కోర్సులను మహిళలు ఉన్న ప్రాంతాల్లోనే నేర్చుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి తన పరిధిలో కనీసం పది మంది నిరుద్యోగ యువతి యువకులను గుర్తించి, వారి పేరు, మొబైల్ నంబర్, ఎంపిక చేసుకున్న కోర్సుతో కూడిన జాబితాను జూన్ 1లోగా సమర్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో దండోరా వేయించి యువతకు అవగాహన కల్పించాలని, నిర్లక్ష్యం ప్రదర్శించిన పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూన్ 5 నుండి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అదే విధంగా, జూన్ 3న న్యూఢిల్లీలో జరగనున్న స్టేట్ జనభాగిదారి కాన్ఫరెన్స్ నేపథ్యంలో, ఐటిడిఏ ఏజెన్సీ పరిధిలోని 19 మండలాల 131 గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల ద్వారా సేకరించిన సమస్యలు, మౌలిక వసతుల అవసరాలు, క్యాస్ట్, ఇన్‌కమ్, పుట్టిన తేదీ, సికిల్ సెల్, ఆధార్, ఎన్ఆర్ఈజీఎస్ తదితర కార్డులకు సంబంధించిన దరఖాస్తులను గ్రామాల వారీగా డాక్యుమెంటేషన్ చేసి సాయంత్రంలోగా ఐటిడిఏ కార్యాలయానికి పంపాలని ఎంపీడీవోలను ఆదేశించారు. వచ్చే నెల 12న పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, అంగన్‌వాడీ పిల్లలను గిరిజన సంక్షేమ శాఖ జీపీఎస్ మరియు ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉద్దీపకం వర్క్‌బుక్ ద్వారా విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడటంతో జీపీఎస్ పాఠశాలల్లో చేరికలు పెరిగాయని తెలిపారు.ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం, క్రీడా సదుపాయాలు, విద్యా అవకాశాలు కల్పిస్తున్నామని, విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేలా 12 రకాల క్రీడలకు అవసరమైన సామగ్రి అందిస్తున్నామని చెప్పారు.ఉపాధి హామీ పనుల్లో గిరిజన కూలీల సంఖ్య పెంచేందుకు ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాల వారీగా జాబ్ కార్డుల వివరాలు సేకరించి పనుల్లో ఎక్కువ మంది కూలీలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ పాల్గొన్నారు.

# జీసీసీ సిబ్బంది 11 మందికి కౌన్సిలింగ్ ద్వారా పారదర్శక బదిలీలు

### ఐటిడిఏ పీవో బి. రాహుల్



**భద్రాచలం, మే 29 (తెలంగాణ వాణి)**
గిరిజన సహకార సంస్థ హైదరాబాద్ జారీ చేసిన 38 జీవో ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన ప్రైమరీ కోపరేటివ్ సొసైటీలలో (జీసీసీ) పనిచేస్తున్న సేల్స్‌మెన్‌లు, ఎంసీడబ్ల్యూ వర్కర్లు, డ్రైవర్లకు ప్రభుత్వ నిబంధనల మేరకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జీసీసీ అధికారులు, సేల్స్‌మెన్ కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఆయన మాట్లాడారు. జీసీసీ పరిధిలోని ఐదు సొసైటీల డీఆర్ డిపోలలో మొత్తం 28 మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 శాతం సిబ్బందికి బదిలీలు చేయాల్సి ఉండగా, 11 మందిని బదిలీ చేసినట్లు చెప్పారు. బదిలీల ప్రక్రియలో వికలాంగులు, మెడికల్ సమస్యలు ఉన్న వారికి ప్రాధాన్యత ఇచ్చి కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగులు కేటాయించినట్లు పేర్కొన్నారు. సేల్స్‌మెన్‌లు, ఎంసీడబ్ల్యూ వర్కర్లు, డ్రైవర్లను కలిపి 11 మందికి పారదర్శకంగా, ఎటువంటి పొరపాట్లు లేకుండా వారు కోరుకున్న ప్రాంతాలకు బదిలీలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎంజీసీసీ సమ్మయ్య, జీసీసీ మేనేజర్లు లక్ష్మాజీ, జయరాజ్, భూషయ్య, అకౌంటెంట్లు ఖయ్యూం, డ్రైవర్లు, సేల్స్‌మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-వెయ్యి రోజుల ప్రాముఖ్యత



**రాయికల్: మే 29(తెలంగాణ వాణి):**
రాయికల్ పట్టణ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంలో మహిళ వారోత్సవాలు తేదీ 25 నుండి 30 వరకు మున్సిపల్ కార్యాలయం నందు శుక్రవారం రోజున డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆడెపు భాస్కర్ అధ్యక్షతన సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ చేతుల మీదుగా ఏడు నెలల పిల్లలకి అన్నప్రాసన మరియు మూడు సంవత్సరాల లోపు పిల్లలకి అక్షరాభ్యాసం నిర్వహి ంచడం జరిగింది. డి డబ్ల్యూ ఓ భాస్కర్ మాట్లాడుతూ వెయ్యి రోజులు అంతా గర్భం ధరించిన రోజు నుండి పుట్టిన పాప రెండు సంవత్సరాల వరకు 1000 రోజులు అంటారు,ఇది చాలా కీలకమైన దశ చాలా జాగ్రత్త వహించవలసి ఉంటుంది. గర్భవతి అని తెలుసుకున్న రోజు రిజిస్ట్రేషన్ చేయించుకుని రక్త పరీక్షలు నిర్వహించిన అంగన్వాడి కేంద్రం నకు వచ్చి గర్భిణిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పోషకాహారం తీసుకోవాలని సూచించారు.డిస్టిక్ట్ కోఆర్డినేటార్ మధు మాట్లాడుతూ పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టవద్దు వారికి ఇంట్లోనే ఆహార పదార్థాలు తయారుచేసి పెట్టాలని తెలిపినారు.డి ఎం సి (డిస్టిక్ మిషన్ కోఆర్డినేషన్) కొండయ్య మాట్లాడుతూ పనిచేయు స్థలాల యందు ఆడవారిపై లైంగిక వేధింపులు ఉన్నచో చట్టాలు దృష్టికి తీసుకొచ్చినచో వారిపై చర్యలు తీసుకుని జరిమానా మరియు జైలు శిక్ష వేస్తారని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ రాఘవులు,చైర్మన్ కటకం రవీందర్,వైస్ చైర్మన్ తురుగ సౌజన్య శ్రీధర్,వార్డ్ కౌన్సిలర్లు,హెల్త్ సూపర్వైజర్,ఏ ఎన్ ఎం,ఆశ వర్కర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు,అంగన్వాడి టీచర్లు, ఆయాలు,గర్భవతులు, బాలింతలు,పిల్లల తల్లులు,కిశోర బాలికలు పాల్గొనడం జరిగింది.

## కందుకూరులో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

### సెక్టర్ సూపర్వైజర్ కే. రమణ

**డిండి మే 29( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలంలోని కందుకూరు గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు సెక్టార్ సూపర్వైజర్ కే. రమణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వచ్చినటువంటి తల్లులను తమ యొక్క చిన్నారులను ఐదు సంవత్సరాలు వచ్చే వరకు అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తెలియజేశారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో ఆటల పాటల ద్వారా ప్రీస్కూల్ న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘ బంధం అధ్యక్షురాలు పి. వెంకటమ్మ, బి.షాలిని అంగన్వాడి టీచర్లు ఐ ఎం విస్తర్, రాణి, యాదమ్మ మరియు తల్లులు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.



# అగ్ని తాకిడికి దగ్ధమైన మామిడి తోటను పరిశీలించిన నాగునూరి నరస గౌడ్

## మామిడి తోట నష్టపరహారానికి సర్వే చేపట్టిన అధికారులు



**జగిత్యాల /బుగ్గారం: 29 మే (తెలంగాణ వాణి విలేకరి )**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావు పేట గ్రామంలో 27 గురువారం రోజున అగ్నికి ఆహుతైన మామిడి తోట బంద్ర భూమక్క కాంతయ్యా వారి రెండు ఎకరాల మామిడి తోటలో 70 మామిడి చెట్లు డ్రిప్పు పైపులతో సహా పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లగా ఆ విషయం తెలుసుకున్న సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్స గౌడు కు తెలియజేయగా, మంత్రి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగునూరి నరస గౌడ్ నష్టం వాటిల్లన మామిడి తోట వద్దకు చేరుకొని పరిశీలించారు. పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి వారికి తెలియజేయగా! వ్యవసాయ అధికారి అక్షిత, ఆర్టికల్స్ అధికారి వంశీకృష్ణ, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించారు. వారు మామిడి తోటను పరిశీలించి, ఎంత నష్టం వాటిల్లంది అంటూ సర్వే చేపట్టారు. అధికారులు సర్వ చేపట్టిన తర్వాత మామిడి తోట బాధిత రైతు కుటుంబానికి తగిన నష్టపరిహారం అందే విధంగా ప్రయత్నిస్తామంటూ అధికారులు రైతు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నరస గౌడ్ కూడా మాట్లాడుతూ రైతు కుటుంబానికి నష్ట పరిహారానికి సరైన పారితోషికం ప్రభుత్వం నుండి అందే విధంగా సహకరిస్తామంటూ రైతుకు ధైర్యం చేకూర్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరస గౌడ్ వెంట యశ్వంతరావుపేట గ్రామ ఉపసర్పంచ్ కోల శ్రీనివాసు, పెద్ద వేని శంకరు రాహుల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిప్పుల కొలిమిలో "గ్రామ దీపికల" పోరుబాట..

## ఎన్ని రోజులు పోరాడితే ప్రభుత్వానికి కళ్లు తెరుచుకుంటాయి?



**తల్లాడ , మే 29(తెలంగాణ వాణి):**

ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు చేరుస్తూ, మహిళలను కోటీశ్వరులను చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి, గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ దీపికలు నేడు రోడ్డెక్కారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత ఎనిమిది రోజులుగా నిప్పుల కొలిమిలా మండుతున్న ఎండలో చేస్తున్న ధర్నాలు, ఆందోళనలు మిన్నంటుతున్నా.. పాలకుల్లో మాత్రం చలనం కనిపించడం లేదు. శ్రమకు తగ్గ ప్రతిఫలం లేక, భద్రత కరువై వారు రోడ్లపై బైఠాయించి చేస్తున్న ధర్నాలకు ప్రతిపక్ష నాయకులు, యూనియన్, ప్రజా సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. కనీస వేతనంతో పాటు, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామ దీపికలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామీణ మహిళా సాధికారతకు బ్రాండ్ అంబాసిడర్లుగా కీర్తించబడే గ్రామదీపికలు నేడు కనీస హక్కుల కోసం వీధిన పడి పోరాడాల్సి రావడం వ్యవస్థీకృత నిర్లక్ష్యానికి నిలువెత్తు అద్దం పడుతుందని ప్రతిపక్షాలు నాయకులు ఆరోపిస్తున్నారు. ఊరి వెలుగుల కోసం శ్రమిస్తున్న తమ బతుకుల్లో వెలుగులు నింపాలని గ్రామ దీపికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభద్రతాభావంతో మగ్గుతున్న గ్రామ దీపికల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అన్నారుగూడెం గ్రామంలో జాతీయస్థాయి మహిళల వారోత్సవాలు కార్యక్రమం.

## హాజరైన ఐసిడిఎస్ సిడిపిఓ. సూపర్వైజర్. సెక్రటరీ. సర్పంచ్.



**తల్లాడ, మే 29 (తెలంగాణ వాణి):**

మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో జాతీయ స్థాయిలో జరుగుతున్న మహిళల వారోత్సవాలు కార్యక్రమం లో భాగంగా శుక్రవారం పోషకాహార ప్రీ స్కూల్ మెటీరియల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి, 1000 రోజుల ప్రాముఖ్యత, కిషోర బాలికలు, తీసుకోవాల్సిన పోషకాలు కలిగిన ఆహారం గురించి, ఈసిసిఈ డే కార్యక్రమాలు, అదేవిధంగా ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మన పెరటిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆకుకూరలు, కాయకురలు, గురించి వివరించారు. తదుపరి 65 సంవత్సరాలు నిండి పదవి విరమణ పొందిన టీచర్లుకూ, ఆయా లకు సూపర్ వైజర్, సాలవాలతో సత్కరించి, చీరలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్ , సెక్రటరీ , ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజరు ,పంచాయతీ గుమస్తా, కిషోరా బాలికలు, ప్రిస్కూల్ పిల్లల తల్లులు,అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

# హజ్, ఏకేశ్వరవాదం, మానవ సమానత్వాన్ని చాటి చెబుతుంది

## షేఖ్ అబ్దుల్ బాసిత్ జమాతే ఇస్లామి హింద్

**కొత్తగూడెం, మే 29 (తెలంగాణ వాణి)**



విశ్వ వ్యాప్తంగా ఉన్న మానవులంతా కులము, మతము, వర్ణం, వర్గం ప్రాంతం బేధభావాలు లేకుండా మీరంతా ఒక్కటేనని హాజ్ చాటి చెబుతుందని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ గ్రామపంచాయతీ లోని మస్జిద్ ఎ ఖుబా జరిగిన ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులంతా సమానమే అని చాటి చెప్పి, ధనం హోదా, అందలం, అధికార అహంకారం వదిలి, మంచి మానవతా విలువలు కలిగి, సహనం, ప్రేమ , త్యాగ గుణాలు పెంపోదించి సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా చేయాడానికే ఇస్లాంలో హజ్ యాత్ర తప్పనిసరి చేయడం జరిగిందని అన్నారు. హజ్ యాత్ర ముగించుకొని తిరిగి వచ్చాకా, హాజీలు తమ చుట్టూ ఉన్న అసమానతలను దూరం చేస్తూ, సమాజంలో మంచిని పెంచి, చెడును నిర్మూలించి, దైవ భీతి ఆధార సత్ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమామ్ మౌలానా మజ్హార్, సోను బాయ్, మదార్ సాహెబ్, తాజుద్దీన్, రఫీ , షబ్బీర్ హుస్సేన్, ఉమర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అన్లోడింగ్, కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, మే:29(తెలంగాణ వాణి ప్రతినిధి)**

జిల్లాలో ధాన్యం అన్లోడింగ్, కొనుగోలు ప్రక్రియను అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఖానాపూర్, కడెం మండలాల్లోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు.

ఖానాపూర్ మండలం సత్తనపల్లి గ్రామంలోని ఏఆర్ఎస్ (రా=రా) రైస్ మిల్లుతో పాటు కడెం మండలంలోని లక్ష్మీ అన్నపూర్ణ రైస్ మిల్లు, నవాబ్‌పేట్, పెద్దబెల్లాల్, నచ్చన్ ఎల్లాపూర్ గ్రామాల్లోని పలు రైస్ మిల్లులను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లుల్లో జరుగుతున్న ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మిల్లుల నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు అన్లోడ్ చేసిన ధాన్యం వివరాలు, అందుబాటులో ఉన్న ఖాళీ స్థలం, రోజువారీ సగటు అన్లోడింగ్ సామర్థ్యం తదితర అంశాలపై అధికారులను, మిల్లు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిల్లుకు సంబంధించిన పలు రికార్డులను క్షుణ్ణంగా



పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్లోడింగ్ ప్రక్రియలో ఆలస్యం జరగకుండా అవసరమైన మేరకు ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. స్థానిక అధికారులు రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, లారీలు త్వరగా ఖాళీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితి తలెత్తకుండా, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని స్పష్టం చేశారు. మిల్లుల తనిఖీ అనంతరం కడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కలెక్టర్ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వివరాలు, ఇప్పటివరకు సేకరించిన ధాన్యం, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం పరిమాణంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో, మిగిలిన ప్రక్రియను కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలు, సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహశీల్దార్లు సుజాత, మొయినుద్దీన్, ఎంపీడీవోలు రాధ, అరుణ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దకంజర్ల మల్లన్న స్వామి, బీరప్ప

- దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం
- ఐనోలు సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, మే 29, (తెలంగాణ వాణి రిపోర్టర్)**

: ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్దకంజర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి దేవాలయాల నిర్మాణాలను సొంత నిధులతో అతి త్వరలో పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

శుక్రవారం ఉదయం పెద్ద కంజర్ల గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పుర ప్రముఖులతో కలిసి ఆలయ నిర్మాణాలను పరిశీలించారు. గతంలో ఆలయ నిర్మాణాల కోసం 10 లక్షల రూపాయల



విరాళాలు అందించినట్లు తెలిపారు. మరో మూడు నెలల్లో ఆలయ నిర్మాణాలు పూర్తి చేసేలా 40 లక్షల రూపాయల విరాళం అందించనున్నట్లు తెలిపారు. గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఫంక్షన్ హాల్, మైనార్టీ ఫంక్షన్ హాల్స్ బ్యాలెన్స్ పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. చిన్న కంజర్ల రహదారిని సైతం విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా నూతన దేవాలయాలు, మసీదులు, ఆశిర్ఖానాలు, చర్చిలను సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

**ఐనోలు సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక**

ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఐనోలు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను నివేదిక రూపంలో తనకు అందించాలని, త్వరలో గ్రామంలో పర్యటించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, శ్రీనివాస్, దుర్గారెడ్డి, హరీష్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు శివారెడ్డి, సల్మాన్ ఖాన్, నసీమా బేగం, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# గీతంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ

## వృత్తి వికాస కార్యక్రమంలో శిక్షకులుగా ఐఐటీ, ఐఐఎస్సీ, బార్క్ నిపుణులు

**పటాన్ చెరు, మే 29, (తెలంగాణ వాణి రిపోర్టర్)**

:సహజంగా భౌతిక శాస్త్రం అంటే విద్యార్థులకు కొంచెం సంకోచం ఉంటుంది. ఆ భావనను పూర్తిగా మార్చివేసి, విద్యార్థుల మక్కువను చూరగొనే పాఠ్యాంశంగా దానిని మలచాలని హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సంకల్పించింది. దాని కోసం, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని, భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమాన్ని (ఆర్పీడీపీ) జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేట్ (ఐపీఏ) సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, సమకాలీన బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గదులలో శాస్త్రీయ జిజ్ఞాస, చురుకైన అభ్యాసం, భావనా స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించే వినూత్న బోధనా పద్ధతుల కోసం పెరుగుతున్న అవసరాన్ని



తీర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులను ఒకచోట చేర్చి, ఇందులో పాల్గొనే వారికి భౌతికశాస్త్రంలోని అధునాతన భావనలు, ఆధునిక విద్యా సాధనాలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు, అనుకరణలు, ఐసీటీ ఆధారిత బోధన, విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తారు. గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు చెందిన అధ్యాపక బృందం బోధనా పద్ధతులు, అభ్యాసన సిద్ధాంతాలపై ప్రత్యేక సెషన్లను కూడా నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని లక్ష్యాన్ని మరింత సుసంపన్నం చేయనుంది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, ప్రయోగాత్మక ప్రదర్శనలు, స్వయంగా తయారు చేసుకునే భౌతిక శాస్త్ర కిట్లు, తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మూల్యాంకన పద్ధతులు వంటి అంశాలు ఉంటాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ; విశిష్ట విజిటింగ్ ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా; ఐఐటీ మద్రాసు ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్; బెంగళూరులోని ఐఐఎస్సీకి చెందిన ప్రొఫెసర్ విభోర్ సింగ్ వంటి నిపుణులు పాల్గొంటారు. అలాగే గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ జి.రవి కుమార్; బాబా అణు శక్తి సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు; మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రొఫెసర్ వనజ, ముంబైలోని టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థ, హోమీ భాభా విద్యా సంస్థకు చెందిన ప్రొఫెసర్ దీపాచారి తదితరులు పాల్గొని, సదస్యులకు తగిన మార్గదర్శనం చేయనున్నారు. ఈ కార్యక్రమం పాఠశాల స్థాయి భౌతిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల కోసం ఉద్దేశించారు. భౌతికశాస్త్ర విద్యలో ఉత్తమ పద్ధతులు, వినూత్న విధానాలను పంచుకోవడానికి ఒక సహకార వేదికను సృష్టించడం దీని లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, ఇతరత్రా వివరాల కోసం కార్యక్రమ సమ్వనకర్తలు షామాబీ (77802 74121) లేదా గోపీకృష్ణ (87120 18815) లను సంప్రదించవచ్చు.

# సర్ పై గ్రామ గ్రామాన అవగాహన కల్పిస్తాం

- పోలింగ్ బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి
- హుజురాబాద్ పార్టీ కార్యాలయంలో సర్ పై నాయకులకు అవగాహన కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**హుజురాబాద్:మే 29 (తెలంగాణ వాణి ప్రతినిది)**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్ పై వాడ వాడల ప్రజలకు అవగాహన కల్పించి ముందు కు వెళ్లాలని దానికోసం పోలిం గ్ బూత్ ఏజెంట్లు పకడ్బందీ గా కృషి చేయాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సర్ కో ఆర్డినేటర్ (సమన్వయ కర్త) కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.



హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో సర్‌పై అవగా హన కార్యక్రమాన్ని హుజురా బాద్ కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులకు అవగాహన కల్పించారు.అనం తరం వారు మాట్లాడుతూ హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఉందని దాన్ని అలాగే కొనసాగించాల ని,ప్రజాస్వామ్యంలో ఓటు అనేది చాలా ముఖ్యమని సర్ పేరుతో బీజేపీ చేస్తున్న వాటి ని కాంగ్రెస్ కార్యకర్తలుగా ప్రజల ఓటు హక్కు కాపాడాల ని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న అన్ని పోలింట్ బూత్ లలో కాంగ్రెస్ నాయకులు సర్ పై విస్తృతంగా ప్రచారం చేయాల ని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ ఛైర్మన్ అంజలి, కౌన్సిలర్లు, జిల్లా ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,దేవస్థాన చైర్మన్లు, డైరెక్టర్లు,అన్ని మండలాల అధ్యక్షులు, అధ్యక్షురాల్లు, బ్లాక్ కాంగ్రెస్ బీసీ,ఎస్సీ, మైనారిటీ, సేవాదళ్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొ న్నారు.

# బిజిగిరి దర్గాను అభివృద్ధి చేస్తాం : ప్రణవ్

- దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం
- దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి, చాధర్ సమర్పించిన ప్రణవ్

**జమ్మికుంట: మే 29 (తెలంగాణ వాణి)**

జమ్మికుంట మండల పరిధిలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పేర్కొన్నారు.శుక్రవారం రోజ బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చాధర్ సమర్పించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ వారు ఘన స్వాగతం పలి కారు.కరీంనగర్ జిల్లా నుండే కాక ఇతర జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి ఈ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని,దర్గాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రెండోసారి ఎస్సీ సెల్ పగ్గాలు చేపట్టిన కొరివి అరుణ్ కుమార్‌కు ఘన సన్మానం

- మహిళా, బీసీ, కిసాన్, మైనారిటీ సెల్ నేతల సమక్షంలో అరుణ్ కుమార్ కు సత్కారం
- ఎస్సీ విభాగాన్ని ముందుండి నడిపించాలని నేతల పిలుపు




**కరీంనగర్: మే (తెలంగాణ వాణి)**
రెండవసారి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన కొరివి అరుణ్ కుమార్ ను శుక్రవారం కరీంన గర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఘనంగా సన్మానిం చారు.ఈ సన్మాన కార్యక్ర మంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాంరెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు పులి అంజనేయు లు గౌడ్,కిసాన్ సెల్ అధ్య క్షులు పురం రాజేశం,మైనా రిటీ సెల్ అధ్యక్షులు మహ్మద్ తాజ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రవణ్ నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కొత్తపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సిరి పురం నాగప్రసాద్,కరీంనగర్ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం లావణ్య,జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అబ్దుల్ రహమా న్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అబ్దుల్ అమీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి తదితరులు అరుణ్ కుమార్ గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ,అరుణ్ కుమార్ నాయకత్వంలో జిల్లా ఎస్సీ విభాగం మరింత బలో పేతం అవుతుందని, పార్టీ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారని ఆకాంక్షించారు.

## హుజురాబాద్ నియోజక వర్గ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**హుజురాబాద్:మే 29 (తెలంగాణ వాణి)**
హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈరోజు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హుజురాబా ద్ పట్టణం,జమ్మికుంట పట్టణం సహా నియోజకవ ర్గంలోని హుజురాబాద్ జమ్మికుంట వీణవంక ఇల్లంతకుంట కమలాపూర్ ఐదు మండలాల్లో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా దృష్టి సారించారు. వేసవి తీవ్రతతో ప్రజలు నీటి కోసం ఇబ్బందు లు పడుతున్నారని,వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రతి గ్రామానికి,ప్రతి కాలనీకీ తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకో వాలని కోరారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేసిన దళితబంధు పథకం రెండో విడతను త్వరితగతిన ప్రారం భించి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగక రంగా ఉంటుందని,ఆలస్యం చేయకుండా అమలు ప్రక్రియ ను పూర్తి చేయాలని సూచిం చారు.నియోజకవర్గ అభివృ ద్ధికి కీలకమైన వీణవంక మండల కేంద్రం లోని డబుల్ రోడ్డు,రాచపల్లి రోడ్డు, పోతిరెడ్డిపల్లి రోడ్డు,కోర్కల్ రోడ్డు,నాగంపేట రోడ్ల అభి వృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ రోడ్ల దుస్థితి కారణంగా ప్రజలు,రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు.రైతులు పండించిన మొక్క జొన్న కొనుగోళ్లలో ఎదురవు తున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు.కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా ప్రభుత్వం చర్య లు తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా 2దీఎఖ ఇళ్ల పంపిణీని పూర్తిగా పారదర్శ కంగా నిర్వహించి నిజమైన అర్హులైన పేద కుటుంబాలకు అందజేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కూడా రాజకీయాలకు అతీ తంగా నిజమైన పేదలను గుర్తించి ఎంపిక చేయాలని సూచించారు.హుజురాబాద్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పలు స్థానిక సమస్యలను కూడా కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

## రైతుల ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్ జరగొద్దు.

- నాణ్యత పరిశీలించిన ధాన్యాన్నే రైస్ మిల్లులకు తరలించాలి
- జూన్ 2 నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి :మే, 29(తెలంగాణ వాణి ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లాలో రైతుల ధాన్యం కొనుగోళ్ల లో ఎలాంటి కటింగ్ జరగొద్దని కలెక్టరేట్‌లో వరి ధాన్యం కొనుగోళ్ల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రైతుల ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్ జరగకూడదని స్పష్టం చేశారు. ఎవరైనా మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నాణ్యత పరిశీలించిన ధాన్యాన్ని మాత్రమే రైస్ మిల్లులకు తరలించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ కటింగ్ చేయవద్దని అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన 100 శాతం ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 2 నాటికి అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి కేంద్రాలను మూసివేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డీఆర్‌డీవో కలిందిని, డీసీవో శ్రీమాల, ఏపీఎంలు, ఏ.పి.ఓ.లు ,సంబంధిత అధికారులు తదితరులు ,పాల్గొన్నారు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**జూలూరుపాడు: మే 29 ( తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం జూలూరుపాడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో పరిశీలించారు. ఈ సందర్భంగా గత రాత్రి కురిసిన వర్షాల కారణంగా మొక్కజొన్న నిల్వలు తడిసాయా అనే అంశంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లతో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడంతో ఎటువంటి నష్టం జరగలేదని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కేంద్రంలో నిల్వ ఉంచిన మొక్కజొన్న నిల్వలను, నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో 3,600 మొక్కజొన్న బస్తాలు ఉన్నాయని, ఈరోజే మొత్తం లోడింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా





పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిన్న ఎన్ని లారీలు లోడింగ్ చేశారో, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో మొక్కజొన్నను గోదాములకు తరలించారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 28 వేల బస్తాలను గోదాములకు తరలించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, కొనుగోలు కేంద్రం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి**

**నిర్మల్, మే:29 (తెలంగాణ వాణి)**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుధర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్--2026 పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేసి, పూర్తి



చేసిన వివరాలను సేకరించాలన్నారు. ఓటర్లు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లోనే తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. సూపర్వైజర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఏఈఆర్‌వోలు (అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు), ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ నేతలకు మెలోడీ స్వదేశీ ప్రజలకు ధరల వేడి

**వనపర్తి : మే 29, (వనపర్తి ప్రతినిధి ):**
ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇటలీ ప్రధాని జార్జియా మెలోని కి మెలోడీ చాక్లెట్ ఇవ్వడం దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఆ అంశాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ వనపర్తి ఎన్ఎస్యుఐ నాయకులు ఈ వినూత్న నిరసనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు బి. శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంతర్జాతీయ వేదికలపై విదేశీ ప్రతినిధులకు తీపి చాక్లెట్లు పంచుతూ ఆనందిస్తోంది. కానీ, అదే సమయంలో దేశంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల భారాన్ని మోపుతూ వారి జీవితాలను చేదుగా మారుస్తోంది. విదేశీ నేతలకు మెలోడీ పంచే ప్రధానికి స్వదేశంలో సామాన్యుడి 'గోడు' ఎందుకు వినిపించడం లేదు అని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే వరకు ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఆపబోమని బి. శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎన్ఎస్యుఐ ముఖ్య నాయకులు, అనిల్ కుమార్ అబ్రార్,శివ కుమార్ , శరత్ ,రాకేష్ , నరేష్ , శివ , మధు , మన్యం రఘు శివాజీ , అమర్ , జునైద్ , శ్రీకాంత్ చారి , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వాహనదారులు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.





## పవర్ లూమ్స్ కార్మికుల సమ్మెకు సిపిఐ నాయకులు సంఘీభావం

**రాజపేట మే: 29(తెలంగాణ వాణి విలేకరి)**
రాజపేట మండలం రఘునాథపురం, భావన రుషి చేనేత కార్మికుల సమ్మె శుక్రవారం 8వ రోజుకు చేరుకున్నా గాని యజమానుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో భావన రుషి చేనేత కార్మికులు సమ్మె చేసే ప్రదేశం వద్ద వంటా వార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు.సమ్మెకు సంఘీభావం తెలపడానికి సిపిఐ నాయకులు చిక్క వెంకటేశం పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ధరలు పెంచాల్సి ఉన్న యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు .వారం రోజులుగా సమ్మె జరుగుతున్న యాజమాన్యాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. రోజు పని చేస్తే గాని పూట గడవని చేనేత కార్మికులు వారం రోజులుగా సమ్మె చేస్తున్న నేత కార్మికులకు, గత ఆరు సంవత్సరాలుగా కూలి రేట్లు పెంచకపోవడం విడ్డూరంగా ఉందని గత ఆరు సంవత్సరాల లో నిత్యవసర సరుకులు రోజురోజుకి పెరుగుతున్న నైపద్యంలో కార్మికులు చేస్తున్న పనికి ప్రతిఫలం మాత్రం శూన్యంగా మారిందన్నారు. ప్రతి రెండు సంవత్స రాలకు ఒకసారి ధరలు పెంచాల్సిన యాజమాన్యాలు పట్టించు కోవడం లేదని అన్నారు. యాజమాన్యాలు స్పష్టత ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. నిత్యవసర సరుకులతో పాటు పెట్రోల్



డీజిల్ ధరలు కూడా రెండింతలు అయ్యాయని ఇప్పటికైనా యాజ మాన్యాలు మా నేత కార్మికుల సమస్యను మానవత దృక్పథంతో వారిని అర్థం చేసుకొని కూలి రేట్ల ధరలు వెంటనే పెంచాలని యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. ధరలు పెరగాలని సమ్మెలో పాల్గొని భావన రుషి కార్మిక సంఘానికి సంఘీభావం తెలిపారు . ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రచ్చ నర్సింహులు గ్రామ శాఖ సిపిఐ కార్యకర్తలు కార్యదర్శి పాల్గొన్నారు. చేనేత కార్మికులకు ధరలు పెరిగేదాకా ఈ సమ్మె ఎన్ని రోజులైనా కొనసాగిస్తామని మద్దతుగా మా పద్మశాలి భావన రుషి సంఘానికి చిక్క వెంకటేశం హామీ ఇచ్చారు. భావన రుషి సంఘం సభ్యులు తెలిపారు.

## దాడి చేసిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు

**సంగారెడ్డి: నారాయణఖేడ్ మే 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మనూర్ మండల పరిధిలోని అతిమ్యాల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మహేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత జర్నలిస్టు ఫోరం నాయకులు సంగారెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వార్త సేకరణకు వెళ్లిన రిపోర్టర్ రాములుపై మార్చి 17న ఉపాధ్యాయుడు దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటనలో సహకరించిన గ్రామస్థులపైనా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ పరితోష్ పంకజ్‌కు ఉమ్మడి మెదక్ జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు రాపాక విజయరాజు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులపై దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, బాధ్యులపై కఠిన చర్యలు



తీసుకోవాలని కోరారు. వారి వెంట తెలంగాణ ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దత్తు రెడ్డి, జర్నలిస్టు సాయిలు ఉన్నారు.

## చేతి వృత్తులు కనుమరుగైన సమయంలో కులవృత్తిని కాపాడుకోవాలి

**-విశ్వకర్మ కుటుంబాలను ఆదుకోవాలని వినతిపత్రం అందజేత**



**చౌటుప్పల్, మే 29 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పాత ఫర్నిచర్ షాప్ ల వల్ల ఇబ్బంది పడుతున్న విశ్వకర్మ కుటుంబాలకు న్యాయం చేయవలసిందిగా శుక్రవారం చౌటుప్పల్ పురపాలక చైర్పర్సన్ మొ గుదాల పావని రమేష్ గౌడ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గోవిందమ్మ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి నాగవాచారి మాట్లాడుతూ నేటి ప్రపంచంలో చేతి వృత్తులు కనుమరుగైన సమయంలో కులవృత్తిని కాపాడాలని విశ్వకర్మలు చేస్తున్న కృషిని ప్రజా నాయకులు, మేధావులు, కుల పెద్దలు గ్రహించి వారికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందజేయాల్సిందిగా కోరారు. అలాగే ఈ పాత ఫర్నిచర్ షాప్ ల వల్ల మనుమయ కుటుంబాల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, ఇప్పటికైనా ప్రతి ఒక్కరు మేలుకొని ఈ పోరాటంలో భాగస్వామ్యులు కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు దేవరకొండ బాబు చారి పాల్గొనడం జరిగింది.

## షార్ట్‌సర్క్యూట్‌తో బులోరోలో తీసుకు వెళుతున్న గడ్డి దగ్ధం

**సంగారెడ్డి :నారాయణఖేడ్ మే29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నారాయణఖేడ్ మండల్ తుర్కపల్లి గ్రామంలో శుక్రవారం బొలెరో వాహనంలో పీర్ల తండా కు చెందిన రైతు రాజు, తన పశువుల మేత కోసం తుర్కపల్లి కి చెందిన రైతు భూపాల్ రెడ్డి నుండి, గడ్డిమోపులను ఖరీదు తీసుకొని బొలెరో వాహనంలో తరలి స్తుండగా డ్రైవర్ విద్యుత్ తీగలను గమనించకుండా బండిని తోలడంతో అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి బొలెరో వాహనంలో ఉన్న గడ్డి కాలిపోవడం జరిగింది. అక్కడే ఉన్న స్థానికులు పక్కనే బోర్ మోటర్ ఆన్ చేసి గడ్డిమోపులను కింద పడేయడంతో వాహనంకు ఎలాంటి ప్రమాదం



జరగలేదు.సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే బొలెరోలో ఉన్న గడ్డి మొత్తం దగ్ధమయ్యాయి.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే సుమారు రూ.10 వేల మేర ఆస్తినష్టం సంభవించినట్లు యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

## బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం



**పెద్దపల్లి :మే,29 (తెలంగాణ వాణి ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీ కార్యదర్శులకు బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు సూచించారు. బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, వాటి నిర్మూలనకు గ్రామ స్థాయిలో ప్రజల్లో చైతన్యం కల్పించాలని అన్నారు. చట్టపరమైన చర్యలతో పాటు సామాజిక అవగాహన కూడా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జెడ్పీ సీఈఓ సంజీవరావు, సూపరింటెండెంట్ రమేష్, జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు, సీడీపీఓ కవిత, డీసీపీఓ జితేందర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ, కనకరాజు, సతీష్, సమత, స్వర్ణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మద్దిరాల వద్ద రోడ్డు ప్రమాదం ట్రాక్టర్ డ్రైవర్ మృతి.

**పెద్దపల్లి :మే, 29(తెలంగాణ వాణి ప్రతినిధి )**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని మద్దిరాల సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ చెందు అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్,ఆటో ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, గాయపడిన శ్రీనివాస్‌ను 108 సిబ్బంది గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలి

**మాజీ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్**



**ఎల్లారెడ్డి మే 29 (తెలంగాణ వాణి)**
ఎల్లారెడ్డి నియోజకవర్గ బి ఆర్ఎస్పార్టీ విస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఫామ్ వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 న శనివారం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నారని ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలా మాజీ ఎమ్మెల్యే లు రాజ్య సభ సభ్యులు సురేష్ రెడ్డి అలాగే మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షుడు దాఫేదార్ రాజు హాజరు కానున్నారని ఈ సమావేశం ఎల్లారెడ్డి నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే సురేందర్ గారి అధ్యక్షణ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు సమావేశంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షుడు ఏగుల నర్సింలు శ్రవణ్ ఎరుకల సాయిలు పాల్దే నారాయణ చర్ల దేవదాస్ మహేందర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## బిజిగిరీ షరీఫ్ దర్గాను సందర్శించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి




**జమ్మికుంట మే 29 (తెలంగాణ వాణి)**



జమ్మి కుంట మండలం బిజిగిరీషరీఫ్ దర్గాను శుక్రవారం హుజురా బాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా మత పెద్దలు,కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. దర్గా ప్రాంగణంలో ప్రార్థనలు నిర్వహించిన అనం తరం ఎమ్మెల్యే అక్కడి పరిస్థితులను పరిశీలించి, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై మత పెద్దలతో మాట్లాడారు. బిజిగిరీ షరీఫ్ దర్గా ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన స్థలమని పేర్కొన్న ఎమ్మెల్యే,దర్గా అభి వృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,అన్ని మతాల పట్ల గౌరవ భావనతో ముందుకు సాగడం సమా జానికి ఎంతో అవసర మని అన్నారు. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా దర్గాలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,మత పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించండి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్.**

**హనుమకొండ మే 29 (తెలంగాణ వాణి టౌన్)**
చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతూ, సాధరణ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించే రౌడీ షీటర్ల పట్ల అణిచివేత ధోరణీతో వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. నెల నేర సమీక్షా సమావేశంలో భాగం కిట్స్ కళాశాల లో వరంగల్ పోలీస్ కమషనర్ అధ్వర్యంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా శాంతి భద్రతలకు సంబంధించి అంశాలను ప్రస్తావిస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించే రౌడీ షీటర్లకు నిర్వహించే కౌన్సిలింగ్‌లో వంద శాతం రౌడీ షీటర్లు అందరు హజర్ కావాలని. ప్రతి నెల ఒకమారు స్టేషన్ అధికారులు వ్యక్తిగతంగా రౌడీ షీటర్ల ఇండ్లను సందర్శించి వారిని తనఖీ చేయాల్సి వుంటుంది. ఇదే సందర్బంగా వారి స్థితిగతులపై కుడా ఆరా తీయాలని, తనిఖీ సమయాల్లో లేని రౌడీ షీటర్ల కదలికలపై వివరాలను సేకరించాలని. నేరాల నియంత్రణలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రి సమయాల్లో బెల్ట్ షాపులను మయించాలని, అలా చేయకుంటే వారిపై కేసులు




నమోదు చేయడం లేదా బైండోర్ చేయాలని, ముఖ్యంగా నిర్ణీత సమయాల్లో షాపులను మయించాల్సిన బాధ్యత సంబంధిత స్టేషన్ అధికారిపై వుందని. రాత్రి సమయాల్లో అధికంగా రద్దీ వుందే ప్రాంతాలను గుర్తించి అక్కడ ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, ఇకపై రాత్రి సమయాల్లో ఎవరైన రోడ్లపై జన్మదిన వేడుకలు జరుపుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చోరీల కట్టడికై ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇండ్లతో పాటు ఇతర వ్యాపార సంస్థల్లో పనులు చేసే వారి వివరాలతో పాటు హస్టల్స్ నిర్వహణకు సంబందించిన వివరాలు సైతం స్థానిక పోలీసులు సేకరించాలని. పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. అధికారుల పనతీరుపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి తప్పని సరిగా ఉదయం 9 గంటల నుండి ప్రజలకు అందుబాటులో వుందాలని, నేరస్థుల అరెస్టు విషయంలో అధికారులు నిర్లష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని, ద్విచక్ర వాహనాల చోరీ అయితే వెంటనే దానిపై కేసు నమోదు చేయాలని, క్షేత్ర స్థాయిలో పెట్రొలింగ్ వాహనాల పనితీరును అధికారులు సమీక్షా జరపాలని, మీ ఉద్యోగానికి మీరు న్యాయం చేస్తే ప్రజలకు న్యాయం చేసినట్లని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పెండింగ్ కేసులు, నేరస్తుల అరెస్టు, కేసుల్లో కోనసాగుతున్న దర్యాప్తు తీరుతెన్నులు, నేర నియంత్రణకై స్టేషన్ పరిధిలో తీసుకుంటున్న చర్యలతో పాటు, ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకుగా అధికారులు చేట్టిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అకింత్ కుమార్, దార కవిత, రాజమహేంద్ర నాయక్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్ రావు, బాల స్వామి,సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ ఖేడ్‌లో వినూత్న నిరసన

**సంగారెడ్డి :నారాయణఖేడ్, మే 29 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని నారాయణఖేడ్ లో సిఐటియు ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్దఆటోలకు తాడు కట్టి లాగుతూ వినూత్నం నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ ఆధ్వర్యంలోపెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర రాష్ట్ర:ప్రభుత్వాలను డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ లను జీఎస్టీ లో కలిపితే ప్రజల మీద భారం పడకుండా లీటర్కు 80 లోపే వస్తుందని ఎందుకు జిఎస్టి లో కలపడం లేదని ప్రభుత్వాలను ప్రశ్నించారు రోజు ధరలు పెరగడంతో ఆటో కార్మికులు ఆటోలు నడపలేని పరిస్థితి ఉందన్నారు ఉదయం నాలుగు గంటలకు ఆటో లైన్ కోసం అడ్డ మీద పెడితే లైన్ వస్తుందో లేదో లైన్ వస్తే ఆటో నిండుతదో లేదో



భయంతో కాలం గడుపుతున్నారని అన్నారు దీంతో ఆటో కార్మికుల కుటుంబాలు గడవని పరిస్థితి ఉందన్నారు రోజువారీగా ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న వారు కొన్ని కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాలి దీంతో చిన్న జీతం కోసం పని చేస్తున్నవారు పెట్రోల్ ధరలతో ఇబ్బందులు పడుతూ కుటుంబ పోషణకు భారమైతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి ప్రజల మీద భారం లేకుండా చూడాలని అన్నారు సంవత్సరానికి ఆటో కార్మికులకు 12000 ఇస్తామని ప్రభుత్వం ఆమె ఇచ్చింది ఇచ్చిన హామీ ప్రకారం కాకుండా 50 వేల రూపాయలు సంవత్సరానికి ఇవ్వాలని అన్నారు లేనియెడల ప్రజలను కార్మికులను ఐక్యం చేసి హామీ నెరవేర్చే విధంగా జరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గేవరకు పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు హనుమతూ రెడ్డి. తుకారాం మహబూబ్ శ్రావణ్ మాణిక్ రావు చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పీఎంజే రాబరీ కేసు సూత్రధారి సుభోధ్ సింగ్ అరెస్ట్

- పోలీసు కస్టడీకి పిటిషన్
- బీహార్ లోని ఆరు కోర్టుల పీటీ వారెంట్లతో బీహార్ జైలు నుంచి కరీంనగర్‌కు తరలింపు
- సీపీ గౌస్ ఆలం

**కరీంనగర్ మే 29 (తెలంగాణ వాణి)**
ఈ నెల 3వ తేదీన కరీంనగర్ పట్టణంలోని పీఎంజే జ్యువెలరీలో పనిచేసే ఉద్యోగులపై కాల్పులు జరిపి దోపిడీకి పాల్పడిన సంచలన రాబరీ కేసులో ప్రధాన నిందితుడు,సూత్రధారి అయిన సుభోధ్ సింగ్‌ను కరీంనగర్ పోలీసులు బీహార్ రాష్ట్రంలోని పూర్ణియా జైలు నుంచి పీటీ వారెంట్‌పై అదుపులోకి తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ కేసుతో పాటు ఇతర కేసుల్లోనూ నిందితు



డిగా ఉన్న సుభోధ్ సింగ్‌పై వివిధ కోర్టుల్లో నమోదైన కేసుల నేపథ్యంలో,మొత్తం ఆరు కోర్టుల పరిధిలో పీటీ వారెంట్లకు అనుమతులు పొందిన అనంతరం అతడిని కస్టడీలోకి తీసుకుని కరీంనగ ర్‌కు తరలించినట్లు సీపీ పేర్కొన్నారు. సుభోధ్ సింగ్‌తో పాటు ప్రత్యేక పోలీసు బృందం గురువారం రాత్రి కరీంనగర్‌కు చేరుకోగా,అర్ధరాత్రి నిందితు డిని గౌరవ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచినట్లు తెలిపారు. అనంతరం కోర్టు రిమాండ్ విధించడంతో అతడిని జైలుకు తరలించినట్లు వెల్లడించారు. కేసుకు సంబంధించిన అంశా లపై మరింత లోతుగా విచా రణ జరిపేందుకు,నిందితుడి ని వారం రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగించా లని కోరుతూ కరీంనగర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు సీపీ గౌస్ ఆలం తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని,త్వరలో మరిన్ని కీలక వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్‌గా తాటిపల్లి రాజన్న

**బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**హుజురాబాద్:మే 29 (తెలంగాణ వాణి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన, దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం నూతన డైరెక్టర్‌గా హుజురాబాద్‌కు చెందిన తాటిపల్లి రాజన్న నియమితులయ్యారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో శుక్రవారం ఆయనకు ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, తాటిపల్లి రాజన్నకు శాలువా కప్పి, పూలమాలలతో అత్యంత ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా సన్మాన గ్రహీత తాటిపల్లి రాజన్న మాట్లాడుతూ ఇంతటి ప్రతిష్టాత్మకమైన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయ డైరెక్టర్‌గా తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామివారి కృపతో, దేవాలయ పాలకవర్గ సభ్యుల పూర్తి సహకారంతో క్షేత్రాన్ని మరింతగా అభివృద్ధి బాటలో నడిపిస్తానని, భక్తులకు అవసరమైన





సదుపాయాల కల్పనకు తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమానికి హుజురాబాద్ లోని వివిధ సంఘాల నాయ కులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై రాజన్నకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ?హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్, కార్యదర్శి మతిన్ ?ప్రముఖులు,రిటైర్డ్ అధికా రులు రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, వేల్పుల రత్నం, పలకల ఈశ్వర్ రెడ్డి ప్రజాప్రతినిధులు,నాయకులు కౌన్సిలర్ ఇల్లందుల సమ్మయ్య,బండ కిషన్,బింగి తిరుపతి, ఇల్లందుల తిరు పతి, కొలిపాక సమ్మయ్య, కుడికాల ప్రభాకర్, పాక సతీష్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, మార్త రవీందర్, వెంపటి సతీష్,వేల్పుల ప్రభాకర్, సాయి, మక్కపల్లి రమేష్, కొలిపాక శ్రీనివాస్,రామాం జనేయులు పాల్గొన్నారు. తెలంగాణ కేసరి పత్రికా రిపోర్టర్ కేసరి మధుకర్ రావు పాల్గొని నూతన డైరెక్టర్‌కు అభినందనలు తెలిపారు. ?తాటిపల్లి రాజన్న నియామ కం పట్ల హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు,వివిధ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం:జిల్లా కలెక్టర్

**మంచిర్యాల,మే 29 (తెలంగాణ వాణి):**
మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా 99 రోజుల కార్యాచరణలో మహిళా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండల సమాఖ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్, అధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణ సదుపాయాల ద్వారా వివిధ వ్యాపారాలలో మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. బ్యాంకు లింకేజీ, ఎన్.ఆర్.ఎల్.ఎం., ప్యాడీ కమిషన్,



పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. పథకాలలో హాజీపూర్ మండలంలో 382 యూనిట్లకు గాను 18 కోట్ల 7 లక్షల రూపాయలు, దండేపల్లి మండలంలో 316 యూనిట్లకు గాను 16 కోట్ల 79 లక్షల రూపాయలు, లక్షెట్టిపేట మండలంలో 512 యూనిట్లకు వారం 18 కోట్ల 23 లక్షల రూపాయలు, మొత్తంగా 1 వేయి 210 స్వయం సహాయక సంఘాలకు 53 కోట్ల 10లక్షల 75 వేల రూపాయలు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులకు రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి ద్వారా లబ్ధి పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలు, వారు ఆర్జించిన లాభాల నుంచి కొంత శాతం సంఘాల ఖాతాలలో పొదుపు చేయాలని, ప్రతి ఒక్కరికి సమాన లాభం చేకూర్చడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందని, కమిటీ సభ్యులు పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేయాలని, పిల్లలు హాజరు శాతం పెంచాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎలాంటి అవకతవకులకు తావు లేకుండా చూడాలని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా వేగవంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణం రాష్ట్రంలోని మొదటగా పూర్తయిందని, ఈ అవకాశాన్ని సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు, మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో రుణాల పంపిణీ కార్యక్రమం



**ఎల్లారెడ్డి మే 29 తెలంగాణ వాణీ ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి హాజరై మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా అర్హులైన మహిళా సంఘాలకు రుణాల మంజూరు పత్రాలను అందజేసి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మెప్మా కీలక పాత్ర పోషిస్తోందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ రవిశంకర్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, పీఎంసీ, మున్సిపల్ వైస్ చైర్మన్ మత్తమాల భాగ్యవతి, మెప్మా అధికారులు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతికి కారణమైన కేసులో స్కూల్ బస్సు డ్రైవర్‌కు రెండేళ్ళ జైలు

**జగిత్యాల మే 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

జగిత్యాల జిల్లాలోని వెల్గటూర్‌కు చెందిన ఆవుల సంపత్ (51) బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరుసాని గ్రామ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తుండేవారు. తేది 2017, 8, 29 న తన ద్విచక్ర వాహనంపై స్కూల్ నుండి ఇంటికి వస్తుండగా, ఏపీ15 వై1380 నంబర్ గల స్కూల్ బస్సును నడుపుతున్న డ్రైవర్ లచ్చయ్య అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి సంపత్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన సంపత్ ను మొదట జగిత్యాల ఆసుపత్రికి, అనంతరం కరీంనగర్, హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ, 2017, 9, 6 న చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనపై బుగ్గారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన ఎస్.ఐ మధుకర్ దర్యాప్తు చేపట్టి నిందితుడిపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసును సమగ్రంగా విచారించిన ధర్మపురి కోర్టు న్యాయమూర్తి యేగి జానకి శుక్రవారం తీర్పు వెలువరిస్తూ నిందితుడు షాకాపురం లచ్చయ్య ను దోషిగా నిర్ధారించి 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించారు.

## కాంపల్లి పోచయ్యను పరామర్శించిన నాయకులు





**ధర్మారం :మే 29(తెలంగాణ వాణి )**

ధర్మారం మండలం లోని కొత్తూరు గ్రామానికి చెందినసీ నియర్ దళిత నాయకుడు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్య కు ఇటీవల కుడి చేతికి శాస్త్ర చికిత్స జరుగగా ఆయనను శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాడే సూర్యనారాయణ, అంబెద్కర్, జ్యోతిభపులే జాతీయ అవార్డు గ్రహీత లు సుంచు మల్లేశం, కొక్కుల రాంనారాయణ, శుక్రవారం వారి నివాసనికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఏఎంసీ డైరెక్టర్ గంధం మహిపాల్, ఎస్సీ సెల్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు వడకపురం రవి, ధర్మారం వార్డు సభ్యులు దేవి కిషోర్, కొత్తూరు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల కుమార్, పుల్లకొల్ల ఎల్లయ్య, నేరువట్ల మల్లయ్య,నేరువట్ల రాజయ్య, బొడ్డు మొగిలి,తదితరులు పాల్గొన్నారు.

## చర్చ్ నూతన ద.హోలీ క్రాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..

**జహీరాబాద్/న్యాల్ కల్: మే 29(తెలంగాణ వాణి ప్రతినిధి)**



న్యాల్ కల్ మండలం రత్నాపూర్ గ్రామంలో శుక్రవారం రోజు జరిగిన సేంట్ పాల్ మెదడిస్ట్ చర్చ్ యొక్క నూతన ద.హోలీ క్రాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో వై.నరోత్తం మాట్లాడుతూ నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమని ఈ కార్యక్రమంలో గ్రామంలో అందరు కులమతాలకు అతీతంగా పాల్గొనడం ఐక్యమత్యానికి నిదర్శనం ఏసుక్రీస్తు చూపిన మార్గంలో అందరు నడుచుకొవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో డి.యస్.డిసౌజ్ థామస్, అనితా కుమారి డిసౌజ్, బస్వరాజ్ పాటిల్,మాజీ ఎంపీటీసీ శాంతకుమార్, యస్.గోపాల్,సర్పంచ్ బి.జార్జ్,సర్పంచ్ కాశినాథ్, మార్టిన్, స్వామిదాస్,చెంగల్ జైపాల్,బి.సతీష్,ఏ.ప్రవీణ్, ప్రభాకర్,విల్సన్, సూర్యప్రకాష్, సంగప్ప,రాజు,పవన్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**నాగిరెడ్డిపేట మండలం మే 29:( తెలంగాణ వాణి ప్రతినిధి )**

నాగిరెడ్డిపేట మండలంలోని గోలి లింగాల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే జాజాల సురేందర్ . ఈ సందర్భంగా జాజాలా మాట్లాడుతూ... గత రెండు నెలల క్రితం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటికి నేటికీ పూర్తి కాకపోవడంపై దుయ్యబెట్టారు. కాలయాపన చేస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు . వర్షాలు పడి వడ్లు తడిసి మొలకలు వస్తున్న పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. స్థానిక ఎమ్మెల్యే రైతుల పథకం చిత్తశుద్ధితో వ్యవహరించి వడ్ల కొనుగోలు చివరి గింజలకు చేయాలని హెచ్చరించారు . రాబోయే రెండు రోజుల్లో కొనుగోలు పూర్తికాకపోతే నిరసనకు దిగుతామని డిమాండ్ చేశారు . ప్రతి గ్రామంలో లారీల కొరతపై రైతులు నిరసన చేపడుతున్న స్థానిక ఎమ్మెల్యే వరి కొనుగోలు పై ఎలాంటి చర్యలు చేపడుతున్నారని విమర్శించారు . కొనుగోలు కేంద్రాలలో మొలకలు వచ్చిన దాన్యాన్ని కూడా కొనుగోలు చేయకపోతే నిరసనకు దిగడానికి ఉపేక్షించబోమని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా మాజీ జెడ్పిటిసి , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య , గోపాల్పేట గ్రామ సర్పంచ్ రాఘవపల్లి వంశీకృష్ణ గౌడ్ , పార్టీ నాయకులు , కార్యకర్తలు, రైతులు , తదితరులు పాల్గొన్నారు .

# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- ఎస్.ఐ.ఆర్.కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపతంగా నిర్వహించాలి.
- ప్రతి ఇంటికి బీ.ఎల్.వో.లు చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి.
- డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి ంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి.
- అభ్యంతరాలు, క్లెయిమ్ లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వ హించాలి
- రాజకీయ పార్టీలతో నిరంతర సమన్వయం కొనసాగించాలి.
- ఎస్.ఐ.ఆర్.కార్యక్రమం పై జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,ఆర్.డి.ఓలు,తహ సిల్దార్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

**కరీంనగర్:మే29(తెలంగాణ వాణి ప్రతినిది)**

స్పెషల్ ఇంటె న్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సంబందిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా ఎన్నికల అధికారులు,ఎన్నికల నమో దు అధికారులు,సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించి ఎస్.ఐ.ఆర్ పై శిక్షణా కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీఓ ఎస్ రమేష్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికా రి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడు తూ 1950 నుంచి ఇప్పటి వరకు దాదాపు 10 సార్లు ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్ర మం నిర్వహించామని తెలిపారు.తెలంగాణ ప్రాంతం లో గతంలో 2002 లో ఎస్.ఐ.ఆర్.కార్యక్ర మం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు,మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్/డూప్లికేట్ ఎంట్రీల తొలగింపు జరుగుతుందని తెలిపారు.అక్టోబర్ 1,2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు






కల్పించ నున్నట్లు చెప్పారు.

జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారు లు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థా యిలో ధృవీకరించాలని ఆదేశించారు.ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాల ని,ప్రతి అర్హత ఓటరిని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని,1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పా టుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రతి బీ.ఎల్.వో వద్ద ఎన్యుమరే టర్ ఫారాలు తగినంతగా అందు బాటులో ఉండేలా చూడాలని,ఎన్యుమరేషన్ సమయంలో ఎలాంటి ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదని తెలిపారు.ప్రతి బీ.ఎల్.వో.కు ఎస్.ఐ.ఆర్ నిబంధనలు,విధి విధానా లు,ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన,పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వ హించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు.డ్రాఫ్ట్ జాబితా విడుదల అనంతరం మ్యాపింగ్‌లో లోపాలు ఉంటే సంబంధిత ఓటర్లకు నోటీసు లు జారీ చేస్తామని తెలిపారు. భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.జూలై 1,1987 కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమ ర్పిస్తే సరిపోతుందని,తల్లి దండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు.జూలై 1,1987 నుంచి డిసెంబర్ 2,2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి ఎవరి అయినా ఒకరి పత్రం సమర్పించాలని, డిసెంబర్ 2,2004 తర్వాత జన్మించిన వారు తల్లిదండ్రుల ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.

జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించ నున్నట్లు పేర్కొన్నారు.ముసా యిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు,కొత్త క్లెయి మ్‌లు,దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవా లని ఆదేశించారు.ప్రతి దర ఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచా రణ నిర్వహించాలని,ఎటు వంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగు తుందని,సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించను న్నట్లు పేర్కొన్నారు.

మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు,వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమి తం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం కొనసాగించా లని,ఎన్నికల ప్రక్రియలో పూర్తిస్థాయి నిష్పాక్షికత పాటించాలని తెలిపారు.అన్ని పార్టీలకు సమాన దూరంలో ఉండటమే కాకుండా,అది స్పష్టంగా కనిపించేలా అధికారులు వ్యవహరించా లని ఆదేశింశారు.

## చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల, విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కృషి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ,మే 29 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల, విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో కృషి చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మహిళా సంక్షేమ వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజుపల్లిలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం 99 రోజుల ప్రణాళికను నిర్దేశించుకుని ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రతి వారం ఒక శాఖ ఆధ్వర్యంలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ వ్యవస్థ ఎంతో కీలకంగా పనిచేస్తుందని, పసిపిల్లలలో పోషకాహార లోపాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలు అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. సొంత భవనాలు లేని అంగన్వాడీ





కేంద్రాలకు కూడా ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందజేస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్రంలో విద్యా విధానాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సమూల మార్పులు చేపడుతోందని విప్ తెలిపారు. నియోజకవర్గానికి రూ.200 కోట్ల వ్యయంతో, 20 ఎకరాల విస్తీర్ణంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' మంజూరైందని, అక్కడ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉత్తమ భోజన వసతి కల్పిస్తామన్నారు. విద్యార్థుల కాస్మొటిక్, డైట్ చార్జీలను పెంచామని, త్వరలోనే నియోజకవర్గానికి ఒకటి చొప్పున తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని, ఒక్కో పాఠశాలలో 1500 మంది చదువుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. అలాగే వైద్య రంగానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల్లో 36 వేల బెడ్స్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. శాత్రాజుపల్లిలో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి పనులను త్వరలోనే పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. జగిత్యాల పోలాస తరహాలోనే, వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మర్రిపల్లి గ్రామంలో 40 ఎకరాల విస్తీర్ణంలో నూతన 'రైతు విజ్ఞాన కేంద్రాన్ని' ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పిస్తూ, నూతన వంగడాలతో సాగు చేసేలా ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

**జగిత్యాల: మే 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్.ఐ.ఆర్ పై శిక్షణా కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 1950 నుంచి ఇప్పటి వరకు దాదాపు 10 సార్లు ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో గతంలో 2002 లో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్, డూప్లికేట్ ఎంట్రీల తొలగింపు జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించనున్నట్లు చెప్పారు.జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హత ఓటరిని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీ.ఎల్.వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని, ఎన్యుమరేషన్ సమయంలో ఎలాంటి ఆధారాలు చూపించాల్సిన





అవసరం లేదని తెలిపారు.ప్రతి బీ.ఎల్.వో.కు ఎస్.ఐ.ఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.డ్రాఫ్ట్ జాబితా విడుదల అనంతరం మ్యాపింగ్‌లో లోపాలు ఉంటే సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జూలై 1, 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి ఎవరి అయినా ఒకరి పత్రం సమర్పించాలని, డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తల్లిదండ్రుల ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ నిర్వహిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం కొనసాగించాలని, ఎన్నికల ప్రక్రియలో పూర్తిస్థాయి నిష్పాక్షికత పాటించాలని తెలిపారు. అన్ని పార్టీలకు సమాన దూరంలో ఉండటమే కాకుండా, అది స్పష్టంగా కనిపించేలా అధికారులు వ్యవహరించాలని ఆదేశించారు.ముఖ్యంగా వి.ఐ.పి, వి.వి.ఐ.పి. ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రముఖుల పేర్లు మిస్ అయ్యాయనే వార్తలు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు కూడా తప్పనిసరిగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల , కోరుట్ల, మెట్ పల్లి ఆర్.డి.ఓ లు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహరావు, తాసిల్దార్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాల గ్రామంలో పేకాట ఆడుతున్న ముఠా అరెస్ట్

**రాజపేట మే: 29(తెలంగాణ వాణి విలేకరి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని జాల గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో ఉదయం సుమారు 11 గంటల సమయం సమాచారం వెంటనే పోలీస్ వారు జాల గ్రామ శివారులోని కిష్టయ్య అనే వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి చూడగా అక్కడ దాదాపుగా 11 మంది కలిసి పేకాట ఆడుతుండడంతో వెంటనే వారిని చూసి అదుపులోకి తీసుకొని విచారించగా వారి యొక్క వివరాలు చాకలి వెంకటేష్ తండ్రి పోచయ్య, గౌండ్ల యాద, సాంద్రా రవి, మాల్గా సతీష్, మేకల మోహన్, కీచు గారి ఎల్లయ్య, కురుమ హనుమంతు, ఏండ్లపల్లి గణేష్, సాయి కుమార్, జూపల్లి జయరాం, గౌటే భాస్కర్ అనే వారి నుండి ఒక సేటు పేక ముక్కలు, అందాజాగా 92,990 రూపాయలు మరియు తొమ్మిది మొబైలు రెండు టూ వీలర్స్, రెండు ఫోర్ వీలర్లను నెంబర్ ప్లేట్ లేని షిఫ్ట్ కార్ ఇక్కడ ఉన్న మంజుల సమక్షంలో పంజానామా నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకుని తదుపరి చర్య నిమిత్తం వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగమంతం చేయాలన ఎంపీడీవో



**నాగిరెడ్డిపేట మండలం మే 29:( తెలంగాణ వాణి ప్రతినిధి)**

నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం గ్రామంలో శుక్రవారం రోజున ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సందర్శించారు . అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇందులో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ .... ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు . రాబోయేది వర్షాకాలం కావున వర్షాల వల్ల నిర్మాణానికి అంతరాయం కలుగుతుంది కాబట్టి వేగంగా నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ , కార్యదర్శి , ఇందిరమ్మ ఇండ్ల కమిటీ , లబ్ధిదారులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

## దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**నాగిరెడ్డిపేట మండలం మే 29:( తెలంగాణ వాణి ప్రతినిధి )**

నాగిరెడ్డిపేట మండలంలోని గోలి లింగాల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే జాజాల సురేందర్ . ఈ సందర్భంగా జాజాల మాట్లాడుతూ......గత రెండు నెలల క్రితం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటికి నేటికీ పూర్తి కాకపోవడంపై దుయ్యబెట్టారు. కాలయాపన చేస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు . వర్షాలు పడి వడ్లు తడిసి మొలకలు వస్తున్న పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. స్థానిక ఎమ్మెల్యే రైతుల పథకం చిత్తశుద్ధితో వ్యవహరించి వడ్ల కొనుగోలు చివరి గింజలకు చేయాలని హెచ్చరించారు . రాబోయే రెండు రోజుల్లో కొనుగోలు పూర్తికాకపోతే నిరసనకు దిగుతామని డిమాండ్ చేశారు . ప్రతి గ్రామంలో లారీల కొరతపై రైతులు నిరసన చేపడుతున్న స్థానిక ఎమ్మెల్యే వరి కొనుగోలు పై ఎలాంటి చర్యలు చేపడుతున్నారని విమర్శించారు . కొనుగోలు కేంద్రాలలో మొలకలు వచ్చిన దాన్యాన్ని కూడా కొనుగోలు చేయకపోతే నిరసనకు దిగడానికి ఉపేక్షించబోమని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా మాజీ జెడ్పిటిసి , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య , గోపాల్పేట గ్రామ సర్పంచ్ రాఘవపల్లి వంశీకృష్ణ గౌడ్ , పార్టీ నాయకులు , కార్యకర్తలు, రైతులు , తదితరులు పాల్గొన్నారు .

## సత్తుపల్లి కోల్ డంప్ యార్డుల పరిశీలన

**కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘ చర్చ**

**టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ "కాపు"**



**కొత్తగూడెం సింగరేణి, మే 29 (తెలంగాణ వాణి)**

ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి లో గల సత్తుపల్లి ఏరియాలోని జేవిఆర్ఓసి, కోల్ డంపు యాడ్లను టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ పరిశీలించారు. శుక్రవారం సత్తుపల్లి ఏరియాలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకునేందుకు ఆ ఏరియాలో పర్యటించారు. అనంతరం సత్తుపల్లి ఏరియాలోని కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై టీబీజీకే జనరల్ సెక్రెటరీ కృష్ణ,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య మేనేజర్ రాజేశ్వరరావు తో కలిసి చర్చించడం జరిగింది. అదేవిధంగా సత్తుపల్లి ఏరియాలో కార్మికుల సంక్షేమం వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల గురించికూడా చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసీ బ్రాంచ్ కార్యదర్శి అశోక్, టీబీజీకేస్ యూనియన్ సీనియర్ నాయకులు పిచ్చయ్య, చంద్రశేఖర్ , రఘువీర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**రాజపేట మే: 29(తెలంగాణ వాణి విలేకరి)**

రాజాపేట మండల కేంద్రంలోని రఘునాథపురం వాగు నుండి సుమారు ఉదయం 8:30 గంటల సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని రాజపేట పోలీస్ వారికి సమాచారం రాగానే వెంటనే రఘునాథపురం వాగు వద్దకు వెళ్లి చూడగా అక్కడ ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన వేముల చందు తండ్రి వెంకటేష్ అనే వ్యక్తి తన యొక్క ఓనర్ అయిన శివరాత్రి ప్రవీణ్ తండ్రి అశోక్ ధర్మారెడ్డి గూడెం చెందిన ట్రాక్టర్ స్వరాజ్ టీజీ30 టీ 56 39 ట్రాక్టర్ తో శివరాత్రి ప్రవీణ్ ఆదేశాల మేరకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని చెప్పగా వెంటనే అతన్ని మరియు ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- రైస్ మిల్లుల వద్దా ధాన్యం 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత

**జగిత్యాల: మే 29 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, రాయికల్ మండలంలోని శివమణి రైస్ మిల్లును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా



మిల్లులకు తరలించాలని ఆదేశించారు.అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు.అనంతరం రైస్ మిల్లులను తనిఖీ చేసి మిల్లర్లు హమాలీల సంఖ్య పెంచాలని ధాన్యం తో వచ్చిన లారీలను 24 గంటల్లోగా అన్లోడ్ అయ్యే విధంగా చూడాలని రైస్ మిల్లర్లు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లు సజావుగా, వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం అన్లోడింగ్ లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, నాయబ్ తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి పథకం రుణం రూ.30 లక్షలకు పెంచాలి

- కంపెనీ మెయిన్ హాస్పిటల్‌ను సూపర్ స్పెషాలిటీగా మార్చాలి
- కొత్త ఆర్టీసీ బస్ స్టాండ్ నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు చేయండి
- సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మారు పేరు కేసులను పరిష్కరించాలి
- సంస్థ పరిధిలోని కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే క్రమబద్ధీకరించాలి
- కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, మే 29 (తెలంగాణ వాణి)**

సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం వడ్డీ లేని గృహ సాయం రూ.10 లక్షల నుండి రూ.30 లక్షలకు పెంచాలని, 250 చదరపు గజాల ఇంటి స్థలాలతో కూడిన "సొంత ఇళ్ల పథకాన్ని" ప్రవేశపెట్టి అమలు చేయాలనీ, కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు కోరారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి పనులతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కొత్తగూడెంలోని సింగరేణి మెయిన్ హాస్పిటల్‌ను సూపర్ స్పెషాలిటీగా మార్చడం ద్వారా కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు ప్రాంతాల కార్మికులతో పాటు ఇతర ఏరియాల కార్మికులకు మెరుగైన



వైద్యం అందుతుందని, అలాగే కొత్తగూడెంలో నూతన ఆర్టీసీ బస్ స్టాండ్ నిర్మాణానికి సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల నుండి రూ.14.00 కోట్లు మంజూరు చేయాలని కోరామన్నారు. సంస్థలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మారు పేరు కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, అధికారుల పీఆర్పీ బకాయిలను విడుదల చేయాలని కోరారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పిస్తూ తక్షణమే క్రమబద్ధీకరించాలని, వేతనాలు పెంచాలని, కొత్తగూడెం నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ చేపట్టాలని, బస్ స్టాండ్ నుండి త్రిమాత టెంపుల్ వరకు, హెడ్ ఆఫీస్ నుండి మెయిన్ హాస్పిటల్ వరకు లైటింగ్ ను సంస్థద్వారా తక్షణమే పనులు ప్రారంభించాలని, పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి హేమచంద్రాపురం రోడ్డును ఫోర్-లేన్‌గా మార్చాలని, 14వ వార్డు రామాలయం నుండి ఎన్ హెచ్-30 వరకు రోడ్డు అభివృద్ధికి సహకరించాని కోరామన్నారు. బాబు క్యాంప్, రామావరంలో బీటీ రోడ్లను సీసీ రోడ్లుగా మార్చాలని, పాత దుకాణాల స్థానంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. లీజు భూములను మున్సిపాలిటీకి అప్పగించాలని, ఉద్యోగుల బదిలీల అభ్యర్థనలను పరిశీలించాలని, పెర్క్ పై ఆదాయపు పన్నును రీయింబర్స్ చేయాలన్నారు. సింగరేణి బలోపేతానికి కొత్త బొగ్గు ప్రాజెక్టులు కేటాయించాలని, దివంగత జేటీఓ చల్లా రాజా శ్రీనివాస్ కుమారుడు, వినికిడి లోపం గల చల్లా భరద్వాజ్‌కు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని కోరామని, తన ప్రతిపాదనలపై సిఎండి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# గని ప్రదేశంలో కార్మికులకు వసతులు,సదుపాయాలు కల్పించాలి

**కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో గుర్తింపు సంఘం చర్చలు**

**కొత్తగూడెం, మే 29 (తెలంగాణ వాణి)**

ఏరియా పీవీకే-5 ఇంక్లైన్‌లో శుక్రవారం ఉదయం నిర్వహించిన మైన్స్ కమిటీ సమావేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, గని పరిసరాల్లో ఉన్న మౌలిక సదుపాయాల లోపాలు, భద్రతా అంశాలు మరియు కార్మిక సంక్షేమానికి సంబంధించిన విషయాలపై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) నాయకులు యాజమాన్యంతో చర్చించారు. ఈ సమావేశానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి భూక్యా రమేష్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు తగిన సంక్షేమ సదుపాయాలు, పరిశుభ్రమైన వాతావరణం, భద్రతా ప్రమాణాలు మరియు మౌలిక సదుపాయాలు కల్పించడం యాజమాన్య బాధ్యత అని స్పష్టం చేశారు. కార్మికుడు ఆరోగ్యంగా,



మానసికంగా ప్రశాంతంగా ఉంటేనే విధులకు క్రమం తప్పకుండా హాజరవుతూ సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తాడని తెలిపారు. గని పరిసరాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మైన్స్ కమిటీ సభ్యులు, గని మేనేజర్‌తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. మాన్‌వేకు వచ్చే దారిలో వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని గుర్తించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే డ్రైనేజీ మరియు నీటి మళ్లింపు చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని కోరారు. అదేవిధంగా స్నానాల గదులు, కార్మికులు ఉపయోగించే సాధారణ ప్రదేశాల్లో ప్రతిరోజూ పరిశుభ్రత నిర్వహించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రత లోపిస్తే కార్మికుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, అలాంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి కార్మికుడికి అండగా నిలిచి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. గనుల్లో పనిచేసే ప్రతి కార్మికుడి సంక్షేమం, భద్రత, ఆరోగ్యం విషయంలో యాజమాన్యం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గని మేనేజర్ శ్యాంప్రసాద్, ఎస్ఓ అనిల్ సాగర్, ఎల్‌హెచ్‌డీ మరియు కామన్ సెక్షన్ ఇంచార్జి శ్రవణ్, యాక్టింగ్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేష్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి భూక్యా రమేష్, మైన్స్ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, సందీప్, సుమన్, సురేందర్ రెడ్డి, దేవుసింగ్, కె. రాంచందర్, శశివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాలిక్ వెహికల్ లిఫ్టర్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం, మే 29 (తెలంగాణ వాణి)**

హేమచంద్రపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్ మోటర్ ట్రాన్స్పోర్ట్ వర్క్ షాప్ నందు ఏర్పాటు చేసినటువంటి "టు పోర్ట్" హైడ్రాలిక్ వెహికల్ లిఫ్టర్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించడం జరిగింది. ఈ పరికరాన్ని ఉపయోగించి కారు యొక్క క్రింది భాగంలో చేయవలసిన ఇంజన్, గేర్ బాక్స్ రిపేర్లను సులభతరంగా చేయవచ్చున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వాహనాలు నిరంతరం విధులకు ఉపయోగించడం వల్ల వాహనాలకు ఏర్పడే మరమ్మత్తుల కోసం మెకానికల్ వర్క్ షాపుల వద్ద ఎక్కువ సమయం వెచ్చించవలసిన పరిస్థితి ఏర్పడిందని,దానికి ప్రత్యామ్నాయం గా మోటర్ ట్రాన్స్పోర్ట్ వర్క్ షాప్ నందు హైడ్రాలిక్ వెహికల్ లిఫ్టర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పరికరాన్ని ఉపయోగించి పనిని



వేగవంతంగా చేయడమే కాకుండా నిర్వహణ ఖర్చులను కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ



వెంకన్న బాబు, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఓ. సుధాకర్ రావు, నరసింహారావు, లాల్ బాబు, కృష్ణ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయండి

**సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల,మే 29 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే, సంబంధిత అధికారులతో శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పరేడ్ గ్రౌండ్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.వేడుకలకు సంబంధించి జెండా ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్దం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల దయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.వేడుకల వద్ద వైద్య బృందాలచే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని,వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని ఆదేశించారు.సిరిసిల్ల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యఅతిథి అందించే సందేశం




రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా తయారు చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కలెక్టరేట్ ఏఓ రామ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com